## కొలను పాక జైన దేవాలయంను సందర్శించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ




2లో...

**- జిష్ణుదేవ్ వర్మ**

ఆలేరు ప్రభాతవార్త: ఆలేరు మండల కేంద్రం కొలనుపాక గ్రామంలో కొలనుపాక జైన దేవాలయంను సందంర్శించడానికి వచ్చిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే, డిప్యూటీ పోలీస్ కమీషనర్ రాజేష్ చంద్రలు ఘనంగా స్వాగతం పలికారు.


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 30, ఆగస్టు 2024 | 16 పేజీలు




రాష్ట్ర గవర్నర్ దేవ్ జిష్ణు వర్మ

# ఆధ్యాత్మికం, సంస్కృతి పరంగా యాదాద్రి జిల్లా ఎంతో ప్రసిద్ధి చెందింది

భువనగిరి, ఆగస్టు 29, ప్రభాతవార్త : భువనగిరి ఆధ్యాత్మికం, సంస్కృతి పరంగా యాదాద్రి జిల్లా ఎంతో ప్రసిద్ధి చెందిదని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాకు చెందిన వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో, జిల్లా అధికారులతో ఆయన సమావేశమైనారు.




2 లో..



2లో...

## ఓటరు జాబితా ఇంటింటి పరిశీలన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త : ఓటరు జాబితాకు సంబంధించి ఇంటింటి పరిశీలన కార్యక్రమాన్ని వారంలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్ధసాధి అన్ని జిల్లాల కలెక్టర్లు, పంచాయతీ అధికారులు, సంబంధిత ఎన్నికల అధికారులతో గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఓటరు జాబితా తయారీ, ప్రచురణ, పోలింగ్ కేంద్రాల గుర్తింపు తదితర అంశాలపై హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం సమావేశం నిర్వహించారు.

## మంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాటు చేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్**

**మంత్రి హెలిపాడ్ ల్యాండింగ్ స్థల పరిశీలన**


**అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**పోలీస్ బందోబస్తు పటిష్టంగా ఉండాలి**



2లో...

చింతలపాలెం ఆగష్టు 29 ప్రభాతవార్త: రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. నేడు మండలంలో వివిధ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు.




2 లో..

## మామూళ్ల మత్తులో జోగుతున్న ఎక్సైజ్ శాఖ

అందిన కాడికి దోచుకుంటున్న వైన్‌షాపు నిర్వహకులు

ఏది కల్తీనో, ఏది అసలిదో తెలియని గందరగోళం

గుడ్లప్పగించి చూస్తున్న ఆబ్కారీ

భువనగిరి, ప్రభాతవార్త : ఎవరి మామూళ్ళు వారికి ఇస్తున్నాం.. తమను ఎవ్వరూ ఏమీ చేయలేరన్న ధీమాలో జిల్లా కొన్ని వైన్‌షాపు షాపుల నిర్వహకులు బెల్ట్ షాపులను ప్రోత్సహించడమే కాకుండా ఎమ్మార్పీ రేట్లను అధిగమనించడంతో పాటు అందిన కాడికి దోచుకుంటున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

# ఆధ్యాత్మికంగా, సంస్కృతి పరంగా యాదాద్రి జిల్లా ఎంతో ప్రసిద్ధి చెందింది రాష్ట్ర గవర్నర్ దేవ్ జిష్ణు వర్మ

మొదటి పేజీ తరువాయి...

ఈ జిల్లాకు రావడం చాలా సంతోషంగా ఉందని, తిరిగి మరొకసారి వస్తానని అన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయ భాగస్వామ్యంతో పనిచేయడం అభినందనీయమని అన్నారు. వివిధ రంగాలలో ప్రసిద్ధులైన జిల్లాకు చెందిన అవార్డు గ్రహీతలను ఆయన అభినందించారు. కళాకరులు ఈసందర్భంగా తాము కృషి చేసిన రంగాలలో సాధించిన ఫలితాలను గవర్నర్ ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా స్వాతంత్ర్య సమరయోధులు మన్నె గోపాల్‌రెడ్డి, కూరెళ్ల విఠలాచార్య, కేతావత్ సోమ్లానాయక్‌లను గవర్నర్ వారి వద్దకే వచ్చి శాలువాలతో సత్కరించారు. ముందుగా జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండగే జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో రాష్ట్ర గవర్నర్ మొదటగా కొలనుపాక జైన దేవాలయం శ్రీ సోమేశ్వర ఆలయాన్ని దర్శించుకున్నారు. జిల్లా పర్యటనకు వచ్చిన గవర్నర్‌కు ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే, డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర వారికి స్వాగతం పలికారు. కొలనుపాకలో శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకొని, అభిషేక పూజలో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ వేదపండితులు, ఆలయ అర్చకులు, పూర్ణకుంభంతో రాష్ట్ర గవర్నర్‌కు స్వాగతం పలికారు. తొలుత దేవాలయం ముందు బతుకమ్మలు, బోనాలు, కోలాటాలతో మహిళలు స్వాగతం పలికారు. అనంతరం స్వర్ణగిరి దేవాలయాన్ని సందర్శించారు. ఈసమావేశంలో గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బి. వెంకటేశం జాయింట్ సెక్రెటరీ జె. భవానీ శంకర్, భువనగిరి మున్సిపల్ ఛైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమానంతరం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్ వందన సమర్పణ గావించారు.



రాష్ట్ర గవర్నర్ జిల్లాకు చెందిన అవార్డు గ్రహీతలను కలుసుకున్న వారిలో పద్మశ్రీ అవార్డు గ్రహీతలు గజం గోవర్ధన్, గజం అంజయ్యా, చింతకింద మల్లేశం, డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య, ఎల్లంకి, కేతావత్ సోమ్లానాయక్, తండా, సంత్ కబీర్ అవార్డు గ్రహీత జెల్లా వెంకటేశం, కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత డాక్టర్ ఎన్.గోపి, కేంద్ర సాహిత్య యువపురస్కార గ్రహీత డాక్టర్ గడ్డం మోహన్‌రావు, రాష్ట్ర ప్రభుత్వ యువపుస్కార గ్రహీత తిరునగిరి శ్రీనివాస్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నిఖిలేశ్వర్, రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ పురస్కార గ్రహీత శ్రీ రామోజు హరగోపాల్, పర్వతారోహకురాలు పడమటి అన్వితారెడ్డి, స్వాతంత్ర్య సమరయోదులు మన్నె గోపాలరెడ్డి, నంది అవార్డు గ్రహీత, ఎండి.డి. అబ్దుల్, జాతీయ ఉత్తమ సినీ గేయ రచయిత డాక్టర్ సుద్దాల అశోక్ తేజ, రాష్ట్ర ప్రభుత్వ విశిష్ట పురస్కారగ్రహీతలు అభినయ శ్రీనివాస్, కోదారి శ్రీనివాస్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ దేవరాజు మహారాజు శరత్ చంద్ర చటోపాధ్యాయ జాతీయ పురస్కార గ్రహీత డాక్టర్ షేక్ అబ్దుల్ ఘని, కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు గ్రహీత దుద్యాల శంకర్, కీర్తి పురస్కార గ్రహీత డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి తెలుగు విశ్వ విద్యాలయం పురస్కార గ్రహీత లింగంపల్లి రామచంద్ర ఉన్నారు.

# మామూళ్ళమత్తులో జోగుతున్న ఎక్సైజ్ శాఖ

మొదటి పేజీ తరువాయి...

యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాల పరిధిలోని 421 గ్రామపంచాయతీల్లో ఏ గల్లీల్లో చూసినా బెల్ట్‌షాపులే దర్శనమిస్తున్నాయి. పచ్చని కుటుంబాలలో చిచ్చుపెడుతున్న బెల్ట్‌షాపులను నిరోధించాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు సైతం మామూళ్ళ మత్తులోనే జోగుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వాస్తవంగా ప్రభుత్వ పాఠశాలలకు హైవే బస్టాండ్‌లకు సమీపంలో, ప్రార్ధన మందిరాలకు సమీపంలో వైన్‌షాపులను నిర్వహించవద్దని ఎక్సైజ్ శాఖ అధికారుల నిబంధనలను స్పష్టంగా వెల్లడిస్తున్నప్పటికి బెల్ట్‌షాపు నిర్వహణలో మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న తీరుపట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా ... ఎక్సైజ్ అధికారులకు ప్రతి షాపు నుంచి నెలకు మామూళ్ళ రూపకంగా వేలాది రూపాయలను చెల్లిస్తున్నారు. వాటిని తిరిగి సంపాదించుకోవాలంటే ఎమ్మార్పీ రేట్లను అధిగమిస్తూ దర్జాగా మద్యం ప్రియుల నుంచి అందిన కాడికి వైన్‌షాపు నిర్వహకులు దోచుకుంటున్న సంఘటనలు సైతం లేకపోలేదు. ఇదిలా ఉండగా ఎమ్మార్పీ రేట్లపై 10 నుంచి 15 శాతం ఎమ్మార్పీ రేట్లను అధిగమనిస్తూ బెల్ట్‌షాపు నిర్వహకులకు మద్యాన్ని వైన్‌షాపు నిర్వహకులు అంటగడుతున్న సంఘటనలు యాదాద్రి జిల్లాలో జోరుగా కొనసాగుతున్నాయి. వైన్‌షాపు నిర్వహకులకు ఎమ్మార్పీ రేట్లపై అధికంగా చెల్లించి, తాము మద్యాన్ని తెచ్చుకుంటున్నామని బాహటంగా పేర్కొనడంతో పాటు ఫుల్‌బాటిల్‌కు రూ.100ల పైచిలుకు మద్యం ప్రియుల నుంచి నిలువునా దోచుకోవాల్సిన దుస్థితి గ్రామాల్లో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ప్రధానంగా అడ్డగూడూరు, వలిగొండ, రామన్నపేట, యాదగిరిగుట్ట, ఆలేరు, మోటకొండూర్ మండలాలలో వైన్‌షాపు నిర్వహకులు బెల్ట్‌షాపులను ప్రోత్సహించడంతో పాటు ఎమ్మార్పీ రేట్లను అధిగమనిస్తూ అందిన కాడికి కొంతమంది వైన్‌షాపు నిర్వహకులు దండుకుంటున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. బెల్ట్‌షాపులను నిరోధించి గ్రామాల్లో ఎరులై పారుతున్న మద్యానికి చెక్ పెట్టాల్సిన ఎక్సైజ్ శాఖ నెలవారి మామూళ్ళపై పెట్టిన పెద్ద ఆసక్తులు వీటిపై దృష్టి సారించడం లేదని గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా సంఘాల సభ్యులు దుమ్మెత్తి పోస్తున్నారు. ప్రతి నెల ఒక్కొక్క వైన్ షాపు నుంచి ఆప్కారీ, స్థానిక ఎక్సైజ్ సిబ్బందితో పాటు టాస్క్‌ఫోర్స్ పేరుతో దాడులు నిర్వహించే సిబ్బందికి ప్రతి నెల మామూళ్ళలే చెల్లించకపోతే తాము షాపులు నిర్వహించలేని దుస్థితి నెలకొందని పేరు వెల్లడించడానికి నిరాకరిస్తున్న కొంతమంది వైన్‌షాపు నిర్వహకులు బాహటంగానే ప్రభాతవార్తతో వాపోతున్నారు. కాగా కొన్ని వైన్‌షాపుల్లో ఖరీదైన మద్యం సీసాల్లో మూతలు తీసి మద్యం ప్రియులకు ఎటువంటి అనూమానాలకు తావు ఇవ్వకుండా నీళ్ళు కలుపుతూ రెండు చేతుల్లా ఆదాయాన్ని సంపాదిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఇటువంటి ఆరోపణలపై దృష్టి సారించాల్సిన ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు సదరు వైన్‌షాపులపై కన్నెత్తి చూడడం లేదని మద్యం ప్రియులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో సుమారుగా 336 షాపులు కొనసాగుతున్నట్లు జిల్లా ఎక్సైజ్ అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నా ఒక్కొక్క గ్రామంలో 5 నుంచి 10 బెల్ట్‌షాపులు దర్జాగా కొనసాగుతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా నడిబొడ్డునే గల మండల పరిధిలో ఏ గ్రామంలోని కిరాణా షాపు చూసినా బెల్ట్‌షాపులే దర్శనమిస్తున్న తీరుపట్ల ఎక్సైజ్ అధికారుల పనితీరు పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎమ్మార్పీ రేట్లను అధిగమనించి మద్యం ప్రియుల జేబులో చిల్లులు పొడుస్తున్న వైన్‌షాపు నిర్వహకులపై కొరడా ఝులిపించడంతో పాటు నెలవారీ మామూళ్ళమత్తులో జోగుతున్న ఎక్సైజ్ శాఖ సిబ్బందిపై ఆ శాఖ ఉన్నతాధికారులు ఏ మేరకు కొరడా ఝులిపించి నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేసేలా ఎలా దృష్టి సారిస్తారో వేచి చూడాల్సిందే.

# ఓటరు జాబితా ఇంటింటి పరిశీలన పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి...

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా పరిశీలన కార్యక్రమాన్ని వారంలోపు పూర్తి చేయడంతో పాటు ఆర్డివోలు వెంటనే ఎంపిడివోలతో సమావేశాలను ఏర్పాటు చేసి ఓటరు జాబితా మ్యాపింగ్, మర్జింగ్‌లపై శిక్షణ ఇవ్వాలని తెలిపారు. వచ్చే నెల 10 నాటికి ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా పూర్తి చేయాలని ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల గుర్తింపుకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ఓటరు జాబితా మ్యాపింగ్ ఇప్పటి వరకు జిల్లాలో 37 శాతం పూర్తయిందని తక్కినది సైతం త్వరగా పూర్తి చేయాలని ఆయన అన్నారు. గ్రామపంచాయతీ ఓటరు జాబితా తయారీలో భాగంగా అసెంబ్లీ ఎన్నికల ఓటరు జాబితా ఆధారంగా ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శుల లాగిన్ల నుండి డేటాను డౌన్‌లోడ్ చేసుకోవడం జరుగుతుందని గ్రామపంచాయతీ వార్డుల వారిగా దీనిని తయారు చేస్తారని తెలిపారు. ఏ వార్డులోకి ఏ ఓటరు వస్తారు అసెంబ్లీ నియోజకవర్గ నెంబర్, గ్రామపంచాయతీ వార్డు పేరు హబిటేషన్ పేరు ఇందులో వస్తాయని తెలపారు. ఓటరు జాబితా మెర్జింగ్‌లపై ఈ నెల 30న ఆర్డీవోలు డివిజన్ స్థాయిలో ఎంపిడిఓలతో సమావేశం నిర్వహించాలని చెప్పారు. ఫిబ్రవరి 9 నుండి ఈ నెల 20 వరకు వచ్చిన అన్ని అభ్యంతరాలు, క్లైంట్స్‌ను పరిష్కరించాలని ఆదేశించారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించే నాటికి తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఆంతకు ముందు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి మాట్లాడుతూ తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించాలని ఓటరు జాబితా మ్యాపింగ్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని వచ్చే నెల 5 నాటికి పూర్తి సిద్ధంగా ఉంచాలని అన్నారు. ఓటరు జాబితా తయారీ ప్రచురణలో ఏలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వొద్దన్నారు. పోలింగ్ కేంద్రాల వివరాలను వచ్చే నెల 10 లోగా నోటీఫికేషన్ ఇవ్వడం జరుగుతుందని అప్పటి వరకు ఎంపిడిఓలు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి ఏమైన మార్పు చేర్పులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, జడ్పి సిఈఓ ప్రేమ్‌కరణ్ రెడ్డి, డిపిఓ మురళి, ఇతర అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# కొలను పాక జైన దేవాలయంను సందర్శించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ







**ఆలేరు ప్రభాతవార్త:** ఆలేరు మండల కేంద్రం కొలనుపాక గ్రామంలో కొలనుపాక జైన దేవాలయంను సందంర్శించడానికి వచ్చిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డివ్ద, జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే, డిప్యూటీ పోలీస్ కమీషనర్ రాజేష్ చంద్రలు ఘనంగా స్వాగతం పలికారు. కొలనుపాకలో శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకొని, అభిషేక పూజలో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్, వేద పండితులు, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో రాష్ట్ర గవర్నర్‌కు స్వాగతం పలికారు. తొలుత దేవాలయం ముందు బతుకమ్మలు, బోనాలు, కోలాటలతో మహిళలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదంర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మహిళ జిల్లా అధ్యక్షులు నీలం పద్మ, మండల అధ్యక్షులు కాంగ్రెజ్ వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు ఎంఎ ఏజాజ్, మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి, మామిడాల అంజయ్య, గాజుల దశరథ, కుళ్ళ నర్సింహులు, పిక్క శ్రీనివాస్, జహంగీర్, ముదిగొండ శ్రీకాంత్తుంగ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాటు చేయాలి

మొదటి పేజీ తరువాయి...

పోలీస్ బందోబస్తు, హెలిపాడ్ స్థలం కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించారు. మంత్రి పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రూట్ బందోబస్తు, కాన్వాయ్, హెలిపాడ్ బందోబస్తు ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, ఆర్ అండ్‌బి అధికారులు, తహసిల్దార్ సురేందర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా ముత్యాలమ్మ బోనాల వేడుకలు

**చౌటుప్పల్, ఆగష్టు 29 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మున్సిపాలిటీలో గురువారం ముత్యాలమ్మ బోనాల మహోత్సవ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒడిబియ్యం పోసి అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు సందగళ్ల విజయ సతీష్‌గౌడ్, కామిశెటి ్ట శైలజ భాస్కర్‌గుప్తా, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, దండ అరుణ్‌కుమార ; బొడిగె బాలక్రిష్ణ, తాడూరి పరమేష్, నాయకులు మునుకుంట్ల సత్యనారాయణ, టి.నర్సింహా, బత్తుల విప్లవ్‌కుమార్, టి.రవి, లింగస్వామి, మహేష్, కిరణ్, శ్రీశైలం, శివ తదితరులున్నారు. అదే విధంగా రత్నానగర్‌లోని బుడిగ జంగాల కాలనీలో



ముతా ్యలమ్మ బోనాల వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కౌన్సిలర్ కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, బొబ్బిళ్ల మురళి, పస్తం గంగరాములు, టి.నర్సింహా, శంకరయ్య, పస్తం కృష్ణ, దశరథ, కల్యాణ్; సత్తయ్య, యాదయ్య తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో బిఫార్మసీ విద్యార్థి మృతి

– మరొకరికి తీవ్రగాయాలు



**గరిడేపల్లి, ఆగష్టు 29 ప్రభాతవార్త** మండలంలోని అప్పన్నపేట గ్రామ శివారులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువతి అక్కడి కక్కడే మృతి చెందగా మరొక యువకుడికి తీవ్రగాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితె కోదాడు మండలం గణపవరం గ్రామానికి చెందిన పిడమర్తి స్రవంతి(21) కోదాడులోని తేజ కళాశాలలో బిఫార్మసీ ఫైనలియర్ చదువుతుంది.తన బంధువైన బంకు నాగరాజు(24) బైక్‌పై గరిడేపల్లివైపుకు వస్తున్నారు. అప్పన్నపేట శివారులో మద్యం మత్తులో లారి నడుపుతున్న డ్రైవర్ వెనుకనుంచి వేగంగా వచ్చి నాగరాజు బైక్‌ను ఢీకొట్టాడు. ఈప్రమాదంలో స్రవంతి అక్కడికక్కడే చనిపోగా, నాగరాజుకు తీవ్రగాయాలు కావటంతో హుజుర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. నాగరాజు స్వగ్రామం పాలకీడు మండలం గుడుగుంట్లపాలెం,నాగరాజు కోదాడులో హాస్టల్ వార్డెన్‌గా పనిచేస్తున్నాడు.ఈక్రమంలో స్రవంతిని నాగరాజు తన ఇంటికి తీసుకెళ్తుండగా ఈప్రమాదం చోటుచేసుకుంది. ఈసంఘటనపై గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

**బీబీనగర్, ఆగష్టు 29 ప్రభాతవార్త**




బీబీనగర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఆర్మీ డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రీడల ప్రాముఖ్యతను తెలిపే వివిధ కృత్యాలను ప్రదర్శించారు. పోస్టర్ ప్రెజెంటేషన్ ఏరోబిక్ డ్యాన్స్, రిథమిక్ యోగా, క్రీడలను సూచించే నృత్యం, ప్రతిభావంతులైన ఆటగాళ్ల విజయాలను ప్రదర్శించడం, పాటలు, ప్రసంగాలతో కళాశాల ప్రాంగణం కోలహాలంతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా॥జి.నిరూప, వైస్ ప్రిన్సిపల్ డా॥పి.రూప, ఫిజకల్ డైరెక్టర్ ఎం.స్వప్న రాజ్ తదితరులున్నారు.

# ఏక కాలంలో రైతులకు రుణమాఫీ చేయాలి : సిపిఎం

**చౌటుప్పల్, ఆగష్టు 29 ప్రభాతవార్త**



రైతులకు ఏక కాలంలో రూ.2 లక్షల రుణమాఫీని చేసి రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. సిపిఎం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రుణ మాఫీకి ఎలాంటి ఆంక్షలు విధించకుండా ఏక కాలంలో మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వ హించారు. అనంతరం ఆర్డిఓ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్య క్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, జల్లెల పెంటయ్య, మద్దెల రాజయ్య, గుంటోజు శ్రీనివాసచారి, గంగదేవి సైదులు, సిర్పంగి స్వామి, దోడ యాదిరెడ్డి, బొడ్డుపల్లి వెంకటేశం, చీరిక సంజీవరెడ్డి, పల్లె మధుకృష్ణ, రాగిరి కిష్టయ్య, బోయిని ఆనంద్, శివకుమార్, యాదయ్య తదితరులున్నారు.

# బోరు బావి గుంతలో జారిపడి యువకుడు మృతి

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**



బోరు బావిలో గుంతలో జారిపడి యువకుడు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మీదేవికాల్వ గ్రామానికి చెందిన పర్రెపాటి వెంకటేష్(28) రోజువారిగా పొలం దగ్గరికి వెళ్లి వచ్చేవాడు. బోరు బావిలో మోటర్ పనిచేయక పోవడంతో బోరుకు రక్షణా వేసినొక అడుగు సిమెంటు ఒడల గుంతలోకి వంగి మోటార్ మరమ్మతులు చేస్తున్న క్రమంలో ప్రమదవశాత్తూ గుంతలో జారీ పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన స్థలానికి మృతుని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు చేరుకొని మృతదేహాన్ని బయటకు తీశారు. ఈ మేరకు మృతుని తల్లి పర్రెపాటి లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఘనంగా బోనాల వేడుకలు

**సంస్థాన్‌నారాయణపురం, ఆగష్టు 29 ప్రభాతవార్త**



సంస్థాన్‌నారాయణపురంలో యాదవులు, ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో బోనాల మహోత్సవ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేసిన బోనాలను మహిళలు ఊరేగింపుగా నిర్వహించి గ్రామ దేవతలకు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో యాదవ, ముదిరాజ్ సంఘాల కమిటీల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# మున్సిపాల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

: ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి



హాలియా, ప్రభాతవార్త. అగస్టు 29ః మున్సిపాల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. హాలియా మున్సిపాలిటీ కార్మికులు గురువారం ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డికి తమ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వినతి పత్రంలో 2023 మే డే కార్మిక దినోత్సవం సందర్భంగా ప్రతి కార్మికుడికి 1000 రూపాయలు పెంచడం జరిగిందని, నేటికి 15 నెలలు గడిసినప్పటికీ అట్టి డబ్బును కార్మికుల అకౌంట్ నందు జమచేయలేదని, అంతే కాకుండా మా యొక్క సాలరీస్ నందు కట్ అయినటువంటి పీఎఫ్ అమౌంట్ కూడా అకౌంట్‌లో జమ కాలేదని, 10 నెలల సోప్ బిల్లులు కూడా ఇవ్వలేదని వినతి పత్రంలో తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే జైవీర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్మికులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జానీబాబా, పరుశురాం, గిరిబాబు, శంకర్, రమణ, యాదయ్య, రేణుక, కావ్య, మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



**హాలియా, ప్రభాతవార్త. అగస్టు 29ః** అనుముల మండలం చల్మారెడ్డి గూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసంద ర్భంగా భారత హాకీ క్రీడాకారులు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పాఠశాల గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు ముడుసు ప్రకాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాలలోని ఫిజకల్ ఎడ్యుకేషన్ టీచర్ గార్లపాటి శ్యామలాదేవిని శాలువాలతో ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లిల్లీ థెరిస్సా, పల్‌రెడ్డి నిర్మల, పరికె రేణుక, మేకల వెంకట్‌రెడ్డి, షేక్ షర్ఫుద్దీన్, కట్టెబోయిన జ్యోతి, కొరేపాక చంద్రకళ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టైం పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం

**హాలియా, ప్రభాతవార్త. అగస్టు 29ః** హాలియా మున్సిపాలిటీలోని టైం పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి మాట్లాడుతూ ధ్యాన్‌చంద్ ఒలంపిక్ క్రీడలలో మూడు సార్లు బంగారు పథకాన్ని సాధించి ఎంతో మంది క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మందా నరేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, పడమటిపల్లి గ్రామం, దేవరకొండ మండలం, నల్లగొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్ద ఉన్న సర్వే నెంబర్ 223/ఆలో విస్తీర్ణం 1883.68 చ.గలు, 1575 చ.మీల విస్తీర్ణంలో భారత పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్ (బి.పి.సి.ఎల్) వారు రిటైల్ అవుట్ లెట్ బంకు స్థాపించనున్నారు.
సరిహద్దులు : **తూర్పు** : పల్లా రవీందర్‌రెడ్డి యొక్క భూమి, **పడమర** : కాటం లక్ష్మమ్మ యొక్క భూమి, **ఉత్తరం:** ఎన్.హెచ్.167 రోడ్డు, **దక్షిణం:** కాటం లక్ష్మమ్మ యొక్క భూమి. ఎవరేని వ్యక్తి లేదా సంస్థ (ఆర్గనైజ్డ్ లేదా అనార్గనైజ్డ్) సదరు ఆస్తిపై ఏవిధమైన ఏవేని అభ్యంతరాలు కలిగి ఉన్న వాటిని ప్రచురణ తేది నుండి 7 రోజులలోపు వారి అభ్యంతరాలకు మద్దతుగా సంబంధిత మరియు అవసరమైన డాక్యుమెంట్లతో పాటు దిగువన పేర్కొన్న చిరునామాలకు తెలుపగలరు.
తేది **29-08-2024**

వి.వి. రామారావు, ఎండి. షౌకత్ అలీ
నివాసం : ఇంటి నెంబర్ : **18/62/1**
గాంధీ నగర్, దేవరకొండ, సెల్ నెంబర్ : **9848787145**

# షరతులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేయాలి

### సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి

*నల్లగొండ 29 ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానంలో భాగంగా ఏలాంటి షరతులు, ఆంక్షలు లేకుండా రైతులందరిని రుణ విముక్తులను చేయాలని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐఎం నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ రుణమాఫీపై స్పష్టత ఇవ్వాలని ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రూ.2 లక్షల రుణమాఫీ అనేది సాహోసోపేతమైదేనని దాన్ని తాము స్వాగతించామన్నారు. తొలుత ప్రతి రైతుకు రూ.2 లక్షలు అని చెప్పిన ప్రభుత్వం తర్వాత రైతు కుటుంబానికి అని మాట మార్చిందని అది కూడా అందరికి మాఫీ చేయడం లేదాన్నారు. రూ.22 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.18 వేల కోట్లకు పైగా జమ చేసినట్లు ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఏక కాలంలో రూ.2 లక్షల మాఫీ చేస్తామని ప్రకటించిన విషయాన్ని ప్రస్తావించారు. రుణమాఫీ 40 శాతం కూడా పూర్తి చేయలేదన్నారు. అలాగే రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతు భీమా స్కీంకు ప్రభుత్వం వెంటనే ప్రీమియం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆందోళనలో ఉన్న రైతులకు ప్రభుత్వం భరోసా కల్పించాలని కోరారు. సిపిఐఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ మొత్తం నల్లగొండ జిల్లాలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు 5 లక్షల 42 వేల 306 ఉండగా ఇప్పటి వరకు 1,71,781 మంది రైతులకు రుణమాఫీ అయిందన్నారు. రాష్ట్రంలో 42 లక్షల మంది రైతులకు 22 లక్షల



మందికి మాత్రమే రుణమాఫీ అయిందన్నారు. రైతు బంధు నేరుగా రైతుల ఖాతాలో జమవుతున్నప్పుడు రుణమాఫీకి సాంకేతిక సమస్యలను చూపడం సరికాదని సూచించారు. రుణమాఫీ కాక కొందరు, రుణమాఫీ అయిన కొత్త రుణాలు మంజూరు కాక మరికొందరు వ్యవసాయ క్షేత్రాలను వదిలి బ్యాంకులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వక్తం చేశారు. ఇప్పటికైనా షరతులు లేకుండా ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సిపిఐఎం నాయకులు బండ శ్రీశైలం, కందాల ప్రమీల, పాలడుగు నాగార్జున ప్రబావతి, సయ్యద్ హాషం, లక్ష్మినారాయణ, వెంకటేశ్వర్లు, సలీం, నర్సిరెడ్డి, శంకరయ్య, నగేష్, చిన్న వెంకులు, రవినాయక్, ఆనంద్, వెంకటరమణరెడ్డి, సత్తయ్య, శ్రీనివాస్, వెంకన్న, చంద్రమౌళి, మహేష్, సరోజ, పద్మ, సైదులు, భిక్షం, గోవర్ధన, కృష్ణారెడ్డి, పెద్దులు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ విధానం రద్దుకు కృషి చేస్తా



*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

నల్గొండలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో సిపిఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్రసిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు శిరందాసు రామదాసు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ రద్దు అంశం పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్స్, బదిలీలు, పండిట్ పిఈటి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించామని సిపిఎస్ విధానం రద్దుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగవెల్లి ఉపేందర్ మాట్లాడుతూ సిపిఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ దశాబ్ద కాలంగా పోరాటం చేస్తున్నామని ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రాజస్థాన్, ఛత్తీష్‌ఘడ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో సిపిఎస్ విధానాన్ని రద్దు చేశారని అదే తరహాలో మన తెలంగాణ రాష్ట్రంలో కూడా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఏకీకృత పెన్షన్ విధానం యూపిఎస్ పేరుతో మరోసారి ఉద్యోగుల సొమ్మును షేర్ మార్కెట్‌లో పెట్టి ఉద్యోగులను పెటుబడిదారీ వ్యవస్థకు తాకట్టు పెట్టాలని చూస్తున్నారని ఇందిరమ్మ రాజ్యంలో పాత పెన్షన్ ప్రకటన కోసం రెండు లక్షల 50 వేల ఉద్యోగుల కుటుంబాలు ఎదురుచూస్తున్నాయని అన్నారు. సిపిఎస్ విధానం రద్దు చేసి 1980 రివైజ్‌పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని విజ్ఞప్తి చేశారు.

## ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితులను ఆదుకోవాలని మంత్రి కోమటిరెడ్డికి వినతి

*చౌటుప్పల్, ఆగస్టు 29 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ట్రిపుల్ ఆర్ రోడ్డు విస్తరణలో భమ్రులు, ప్లాట్లు కోల్పోతున్న బాధితులను ఆదుకోవాలని రాష్ట్ర రోడ్లు, రవాణా శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని సిపిఎం రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. గురువారం జూలకంటి నాయకత్వంలో జిఎంటిఎస్ రాష్ట్ర నాయకులు బండారు నర్సింహా మంత్రిని కలిసిన సందర్భంగా ఈ మేరకు విన్నవించారు. ట్రిపుల్ ఆర్ రోడ్డు విస్తరణలో వ్యవసాయ భూములతో పట గతంలో జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోయారని, సోలార్ 11 కెవి ఒకసారి, హై టెన్షన్ టవర్స్, 132 కెవి టవర్స్‌కి భూములను కోల్పోవడం జరిగిందన్నారు. తిరిగి ట్రిపుల్ ఆర్ రోడ్డు విస్తరణలో సైతం విలువైన మిగిలిన భూములను కోల్పోవడం జరుగుతుందన్నారు. దీంతో పూర్తి స్థాయిలో భూములను కోల్పోయి నిర్వాసితులౌతున్నారన్నారు. భూములు, ప్లాట్లు కొల్పోతున్న వారికి న్యాయం చేస్తామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. ఈ



కార్యర్కమంలో గుజ్జుల సురేందర్‌రెడ్డి, చలమందరాజు, జాల పెద్ద జంగయ్య, శ్రీశైలం, జంగయ్య, వెంకటేశం, యాదయ్య, బసవయ్య, నర్సింహా, చిన్న వెంకటేశం, గాలయ్య, రంగయ్య, వేణు, బలికె నర్సింహా, ఎల్లప్ప, మధు, చింతల ప్రభాకర్‌రెడ్డి, మార్గం మల్లయ్య, నర్సింహా, రాజు, స్వామి తదితరులున్నారు.

## క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

**నేరేడుచర్ల ఆగష్టు 29 ప్రభాతవార్త** తెలుగు భాష దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాల సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్తానిక ప్రముఖ వ్యాపారి, లయన్స్‌క్లబ్ సభ్యులు తాటికొండజానకిరామ్‌రెడ్డి విద్యార్థినీ విద్యార్థులకు రూ.15 వేల విలువైన క్రీడా దుస్తులను అందజేయగా పాఠశాల ప్రధానోపాద్యాయులు బట్టు మధు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా తెలుగు భాషా ఉద్యమ పితామహులు గిడుగు వెంకటరామ్మూర్తి, మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.భీకోజీ, టి.రామమూర్తి, ఎం.బాలు, పి.వీరబాబు, ఎం.సైదులు, రషీద్‌ఖాన్, జానకిరాములు, వెంకటేశ్వరరావు, అన్నపూర్ణ, నరసింహారావు, మాధవి, వెంకటేశ్వర్లు, భానుమతి, జానయ్య, వెంకటరెడ్డి, యాదగిరి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవత ఉత్సవాలు గ్రామస్థుల ఐక్యతకు నిదర్శనం

*నార్కట్‌పల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త*

ఎన్ని రాగద్వేషాలు ఉన్నా గ్రామ పండుగలైన గ్రామదేవతల ఉత్సవాలు బొడ్రాయి, బోనాలు వంటి ఉత్సవాలలో గ్రామస్థుల ఐక్యత కనిపిస్తుందని, ఇవి మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని నార్కట్‌పల్లి మడంల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు. గురువారం శ్రావణ మాసం సందర్భంగా మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలో నిర్వహించిన ముత్యాలమ్మ బోనాల ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరయి ఆనందోత్సాహాలతో ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఈ నెల 31, సెప్టెంబర్ 1న జిల్లాస్థాయి శిక్షణ తరగతులు

*నల్లగొండ 29 ప్రభాతవార్త*



సిఐటియు నల్లగొండ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు ఈ నెల 31, సెప్టెంబర్ 1న హాలియ పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి తెలిపారు. గురువారం దొడ్డి కొమరయ్య భవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సిఐటియు నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజకీయ వైజ్ఞానిక తరగతులు ఆగస్టు 31, సెప్టెంబర్ 21 తేదిలలో హాలియా పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఆగస్టు 31, సెప్టెంబర్ ఒకటి రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న క్లాసులకు సిఐటియు రాష్ట్ర నాయకులు హాజరవుతారని ఎంపిక చేసిన ప్రతినిధులు తప్పకుండా హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు లక్ష్మినారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి దండెపల్లి సత్తయ్య పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికి బేషరతుగా రుణమాఫీ చేయాలి

నాగారం 29 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికి బేషరతుగా రుణమాఫీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం అన్నారు. గురువారం సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీలో భాగంగా నాగారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి మంత్రుల ప్రకటనలు రైతులను ఆందోళనకు గురి చేస్తున్నాయని అధికారంలోకి రాకముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతి ఒక్క రైతుకు 2 లక్షలు రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కుటుంబం ఆధారంగా రెండు లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి నిలబెట్టుకోలేదని ఆరోపించారు. మూడు విడతలుగా చేస్తామని ఈ మూడో విడతలో కూడా 2 లక్షల పైన ఉన్నవారికి రుణమాఫీ చేయలేదని అన్నారు. బ్యాంకర్లు కూడా రైతుల విషయంలో తీవ్ర నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు బ్యాంకుల ముందు క్యూలైన్‌లో నిలబడాల్సి వస్తుందని అన్నారు. ఈ విధానాలతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తమకు రుణమాఫీ అవుతుందో లేదో అని ఆందోళన పడుతున్నారని అన్నారు. వర్షాకాలం పంటలకు కూడా బ్యాంకర్లు రుణాలు ఇవ్వలేదని దీంతో ఖరీఫ్ పంట పెట్టుబడికి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆలోచించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. రోజుకో మాట మాట్లాడి రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా రెండు లక్షల రుణమాఫీకి కట్టుబడి వెంటనే రైతుల ఖాతాలో వేయాలని లేని పక్షంలో రైతుల పక్షాన పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ బ్రహ్మయ్యకు వినతినత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, సిపిఎం మండల కార్యదర్శి కడెం కుమార్, మండల కమిటీ సభ్యులు కడెం భిక్షం, ఎల్లమ్మ, మల్లమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద

## 26 గేట్లు ఎత్తివేత

*నాగార్జునసాగర్ 29 ప్రభాతవార్త*



నాగార్జునసాగర్‌కు భారీగా వరద ఉధృతి పెరగడంతో సాగర్ క్రస్ట్ గేట్ల నుంచి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో సాగర్ అందాలను చూసేందుకు పర్యాటకులు భారీగా తరలివస్తున్నారు. నీటి ఉధృతి పెరగడంతో అధికారులు 26 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ గేట్లు ఎత్తడంతో ప్రాజెక్టు అందాలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో పర్యాటకులు తరలివస్తున్నారు. ఎగువన శ్రీశైలం నుంచి భారీగా వరద రావడంతో సాగర్ నిండుకుండలా మారి ఆహ్లాదకరంగా కనిపిస్తుంది. సాగర్‌ను చూడడానికి ఏపి, తెలంగాణ రాష్ట్రాల నుంచి పర్యాటకులు పోటెత్తుతున్నారు. దీంతో డ్యాం పరిసరాలు పర్యాటకులతో సందడిగా మారాయి. శ్రీశైలం నుంచి భారీగా వరద పోటేత్తడంతో నాగార్జునసాగర్ డ్యాం నిండుకుండలా మారింది. దీంతో అధికారులు డ్యాం గేట్లన్ని ఎత్తారు. శ్రీశైలం నుంచి భారీగా వరద వస్తుండడంతో నాగార్జునసాగర్ నిండుకుండలా మారింది. దీంతో ప్రాజెక్టు 26 గేట్లను ఎత్తి నీటిని 2,65,904 దిగువకు వదులుతున్నారు. ఇన్ ఫ్లో 3,14,910 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 3,14,910 క్యూసెక్కులు కొనసాగుతుంది. ప్రస్తుత నీటిమట్టం 590 అడుగులు కాగా పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు ఇక ప్రస్తుత నీటి నిల్వ 312.0450 టిఎంసిలు కాగా ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టిఎంసిలుగా కొనసాగుతుంది. జల విద్యుత్ కేంద్రం ద్వారా 29,394 క్యూసెక్కులు, కుడి కాలువ ద్వారా 9160 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 8280 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బిసి ద్వారా 1800 క్యూసెక్కులు, ఎల్ఎల్‌సి ద్వారా 600 క్యూసెక్కులు మొత్తం ఔట్ ఫ్లో 28923 క్యూసెక్కులుగా కొనసాగుతుంది.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

*నాగార్జునసాగర్ 29 ప్రభాతవార్త*



నాగార్జునసాగర్ నియోజకవర్గంలో పెద్దవూర మండలం మరియు తిరుమలగిరి సాగర్ మండలానికి చెందిన సిఎం రిలీఫ్ ఫండ్‌కి అర్హులైన 200 మందికి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ తన నివాసంలో గురువారం చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా జడ్‌పి వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, అనుమల మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, నాగార్జునసాగర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పగడాల నాగరాజు, తిరుమలగిరి సాగర్ మండల అధ్యక్షులు కృష్ణ నాయక్, పెదవరం మండల అధ్యక్షులు పబ్బు గిరి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యే వేముల చిత్రపటాలకు పాలాభిషేకం





## గుండ్రాంపల్లిలో ఆర్టీసి ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసులు ప్రారంభం

### హర్షం వ్యక్తం చేసిన గ్రామస్థులు, ప్రయాణీకులు

**చిట్యాల రూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త** చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో నాయకులు, పార్టీ శ్రేణులు రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫి శాకల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటాలకు గురువారం పాలాభిషేకం చేశారు. వివిధ అవసరాల నిమిత్తం గుండ్రాంపల్లి గ్రామం నుంచి నిత్యం వందలాది మంది నల్లగొండ, హైదరాబాదుకు వెళుతుంటారు. కానీ తమ గ్రామంలో ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపకపోవడంతో ప్రయాణానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఇటీవల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , ఎమ్మెల్యే వేముల వీరేశంలను వేర్వేరుగా కలిసి వినతిపత్రాలు అందజేశారు. నల్లగొండ వైపు నుండి హైదరాబాదు, హైదరాబాదు నుండి నల్లగొండ వైపుకు వెళ్ళే ఎక్స్‌ప్రెస్ బస్సులను గుండ్రాంపల్లిలో ఆపేందుకు అనుమతి ఇప్పించాలని కోరారు. ఈ విషయాన్ని మంత్రి నల్లగొండ రీజనల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్ళి ఎక్స్‌ప్రెస్ బస్సులను ఆపించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో గురువారం నుండి గ్రామానికి ఎక్స్‌ప్రెస్ బస్సు సౌకర్యం ప్రారంభం కావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ సర్వీసు రోడ్డులో గ్రామానికి తొలిసారిగా వచ్చిన సూర్యాపేట డిపోకు చెందిన ఆర్టీసి ఎక్స్‌ప్రెస్ బస్సుకు ఘనస్వాగతం పలికారు. బస్సు ముందు మంత్రి, ఎమ్మెల్యే చిత్రాలతో కూడిన ప్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించి, వారికి జై కొడుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎక్స్‌ప్రెస్ బస్సులను గ్రామంలో ఆపడం వలన గుండ్రాంపల్లితో పాటు సమీప గ్రామాల ప్రజలు, వ్యాపారస్తులు, విద్యార్థులు, ఉద్యోగులకు రవాణా కష్టాలు తీరాయని సంతోషం వ్యక్తం చశ్రారు. ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. బసు ్సలను తమ గ్రామంలో ఆపేందుకు సహకరించిన మంత్రి ఎమ్మెల్యేతో పాటు ఆర్టీసి అధికారులకు కాంగ్రెస్ నాయకులకు పలువురు గ్రామస్తులు, ప్రయాణీకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ దోర్నాల రామచంద్రయ్య, మాజి వైస్ ఎంపిపి బండ కిష్టయ్య, మాజి సర్పంచ్ ఏసిరెడ్డి, బెచ్చి రెడ్డి, మాజి ఎంపిటిసి దుబ్బ పద్మకుమారస్వామి, నాయకులు గోపగోని నర్సింహ్మా, బొడిగె బాలరాజు, చెరుకు స్వామి గౌడ్, బండ లింగస్వామి, కాసర్ల నరసింహ, బుస్స శ్రీనివాస్, అన్నెబోయిన రమేష్, రెడపాక స్వామి, దొంతరబోయిన శ్రీకాంత్, దోర్నాల లింగయ్య, కాసర్ల రాజు, బడే రవి, శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు వరం

**- ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి**



**నిడమనూరు, అగస్టు 29, ప్రభాతవార్త:** సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు వరమని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. గురువారం నిడమనూరు మండలం ముప్పారం గ్రామానికి చెందిన బైరోజు రాజయ్యకి 60 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు వరమని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం, ముప్పారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మైసయ్య, మాజీ సర్పంచ్ మేరెడ్డి వెంకటరమణ, కోట్ల సైదయ్య, శెట్టి వీరేశం, దారం యాదగిరి తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం



**నాగార్జునసాగర్ 29 ప్రభాతవార్త** ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ జీవితంలో బదిలీలు సహజమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు దాసరి రాజశేఖర్ అన్నారు. గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న ప్రధానాచార్యులు దారా పాండయ్య సిబ్బంది మంగమ్మలు బదిలీపై వెళ్లడంతో ఆత్మీయ విడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో బదిలీలు పదోన్నతులు సహజమైనవిగా వివరించారు. ఉద్యోగి పరిపాలన కాలంలో చేసిన పనితీరు భవిష్యత్తు కాలానికి కొలమానంగా ఉంటుందని ఆయన తెలిపారు. మారుమూల ప్రాంత గ్రామీణ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత వెలికి తీసేందుకు తీసుకున్న చర్యలు అభినందనీయమన్నారు. మారుమూల గ్రామ విద్యార్థులకు సేవ చేయడం అదృష్టమని అన్నారు. ప్రధానాచార్యులు దారా పాండయ్య మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాల కాలంలో కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అధ్యాపకులు సిబ్బంది అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. మారుమూల గ్రామీణ కళాశాల నుండి ఐఐటి విద్యా సంస్థల్లో అడ్మిషన్లు పొందడం అధ్యాపకులు అందించిన సహకారం స్ఫూర్తి మరువలేనివని గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వ రంగ విద్యా సంస్థలను కాపాడుకునేందుకు విద్యార్థులు తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ అనసూర్య, అధ్యాపకులు, సిబ్బంది చింతపల్లి వెంకటయ్య, మహేశ్వర్, ప్రసన్నలక్ష్మి, గోపాలకృష్ణ, రవిందర్ నాయక్, జనార్ధన్, రజబ్ అలీ, ఉపేంద్ర చారి, సైదమ్మ, శంకర్, మెరీనా, సోమయ్య, జానకిరాములు, ఉష, నరసింహ, బ్రహ్మచారి, లింగయ్య, మహేష్ కుమార్, సైదులు, రఘు, కోటేశ్వరరావు, వినోద్‌కుమార్, సతీష్, నాగరాజు, దుర్గా, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అధ్యాప కులు విద్యార్థులు సిబ్బంది బదిలీపై వెళ్తున్న ప్రధానాచార్యులు పాండయ్య, మంగమ్మ, నూతనంగా విధులు చేపట్టిన రాజశేఖర్‌లను ఘనంగా సన్మానించారు. అనంతరం తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు అధ్యాపకులు జానకిరాములను ఘనంగా సన్మానించారు.

# వైభవంగా శ్రీలక్ష్మీనారాయణ స్వామివారి మహాయజ్ఞం



**కట్టంగూర్, ఆగస్టు 29,ప్రభాతవార్త** మండల కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీలక్ష్మీనారాయణ స్వామివారి ఆలయంలో ద్వితీయ వార్షిక లక్ష్మీనారాయణ స్వామివారి ఏకాదశి మహాయజ్ఞ కార్యక్రమం కన్నులపండువగా ప్రారంభమైంది. ఈకార్యక్రమంలో భాగంగా గురువారం ద్వితీయ మహాయజ్ఞాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. ఆలయ పూజారి రామడుగు శ్రీనివాసశర్మ, కౌలక్ రోహిత్‌శర్మ ఆధ్వర్యంలో యాగ క్రతువును జరిపించారు. తొలుత స్వామివారి మూలవిరాట్టుకు పూజలు చేసిన అనంతరం శ్రీలక్ష్మీనారాయణ స్వామి వారి ఉత్సవ విగ్రహాలతోపాటు కనకదుర్గ అమ్మవారు శివలింగాలకు పంచామృత అభిషేకాలు ప్రత్యేక కుంకుమార్చనలు జరిపించారు. అనంతరం ఏకాదశి మహాయజ్ఞాన్ని నిర్వహించారు. ఎంతో ముక్తిని అందించే ఏకాదశి మహాయజ్ఞాన్ని గత ఏడాది తొలి ఏకాదశి నుండి ఈఏడాది తొలి ఏకాదశి వరకు నిర్విఘ్నంగా నిర్వహించడం జరిగిందని, భక్తుల కోరిక మేరకు ఏడాది శ్రావణమాస ఏకాదశి నుండి వచ్చే ఏడాది శ్రావణమాసం వరకు ద్వితీయ వార్షిక ఏకాదశి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆలయ పూజారి శ్రీనివాసశర్మ తెలిపారు. ఇట్టి మహత్తర అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పూజా కార్యక్రమాల్లో గుండు రూప, కుక్కడపు అరుణ, నాళ్ల వాసవి, కాపుగంటి రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# చండూరులో ఘనంగా బోనాలు



**చండూరు,29ఆగస్ట్,ప్రభాతవార్త:** శ్రావణమాసం బోనాల కార్యక్రమంలో భాగంగా చండూరు మున్సి పాలిటీతో పాటు మండలంలోని బంగారుగడ్డ, ఉడతలపల్లి, కస్తాల, తదితర గ్రామాలలో గురువారం అంగరంగ వైభవంగా బోనాల పండుగను నిర్వహించారు.బోనాల సందర్భంగా ఆడపడుచులందరూ తమ కుటుంబ సభ్యులంతా సుఖ సంతోషాలతో ఉండాలని, పసిడి పంటలు పండాలని భగవంతుడిని కోరుకుంటూ గ్రామ దేవతలకు ,అదేవిదంగా గత సంవత్సరం మొక్కుకున్న కోరికలను ఈ సంవత్సరం శ్రావణమాసంలో నైవేద్య రూపంలో అమ్మవారికి సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు.ఈ సందర్భంగా ఆడపడుచులు,మహిళలు గ్రామదేవతలకు కొబ్బరికాయలు,నైవేధ్యం ,నూతన వస్త్రాలను ముత్యాలమ్మ, శ్రీరేణుకా ఎల్లమ్మ ,ఇంద్రపాటి ముత్యాలమ్మతల్లి, కోటమైసమ్మతల్లి, బొడ్రాయి ,గ్రామ దేవతలకు భక్తి శ్రద్ధలతో సమర్పించి చల్లగా చూడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, కారింగు రామ్మూర్తి ,గండూరి నగేష్, కుంభం రాజు, మున్సిపాలిటీ కౌన్సిలర్‌లు అన్నపర్తి శేఖర్,కోడి వెంకన్న, భూతరాజు దేవయ్య, నాగిళ్ల శంకర్,భూతరాజు దశరథ,కారింగు యాదయ్య, గజ్జల ,చిన్నపరెడ్డి,గ్రామ పెద్దలు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నరసింహారావు సేవలు మరువలేనివి

## ..ఉజ్జిని యాదగిరిరావు

**చింతపల్లి,29ఆగస్ట్,ప్రభాతవార్త:**



సిపిఐ నాయకులు ఉజ్జిన నరసింహారావు సేవలు మరువలేనివని మునుగోడు మాజి ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అన్నారు. మండల పరిధిలోని ఘడియ గౌరారం గ్రామంలో గురువారం నరసింహారావు 10వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన స్మారక స్థూపానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా యాదగిరి రావు మాట్లాడుతూ చిన్ననాటినుండి వామపక్ష భావజాలానికి ఆకర్షితులై ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో చేరి ఎన్నో విద్యార్థి ఉధ్యమాలు నిర్వహించారన్నారు.తదనంతరం భారత కమ్యూనిస్టు పార్టీలో చేరి ఎన్నో ప్రజా పోరాటాలు నిర్వహించారన్నారు. మర్రిగూడ మండలాన్ని కేంద్రంగా చేసుకుని నరసింహారావు నిర్వహించి ప్రజా పోరాటాలు చిరస్మరణీయం అన్నారు.తాను నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వనరకు ఎర్ర జెండా నీడనే నిలిచిన పోరాట యోధుడు అన్నారు. ఆయన భౌతికంగా మనముందు లేకపోయినా ఆయన ఆశయ సాధనకోసం పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని యాదగిరిరావు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఘడియ గౌరారం మాజి సర్పంచ్ ఉజ్జిని యాదమ్మ, జక్కుల మల్లేష్,జక్కుల సత్తయ్య, వరికుప్పల రామకృష్ణ, పర్వతాలు, నారిమళ్ల కిష్టఫర్, కృష్ణయ్య, ముత్యాలు, పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పెద్దమ్మతల్లి అనుగ్రహం పొందాలి

## ...ప్రవీణ వెంకట్‌రెడ్డి



**చింతపల్లి,29ఆగస్ట్,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ పెద్దమ్మతల్లి అనుగ్రహం పొందాలని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటి మాజి చైర్మన్ ,చింతపల్లి మాజి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి అన్నారు.గురువారం చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో పెద్దమ్మతల్లి పండుగ సందర్భంగా పెద్దమ్మతల్లి,ముత్యాలమ్మ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు.ప్రతి ఒక్కరూ ఆధ్మాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ మాజి ఉప సర్పంచ్ నక్కమోని ప్రేమలత పరమేశ,మాజి వార్డు సభ్యులు నక్కమోని శ్రీను,గ్రామ పెద్దలు దెంది వినోదమ్మ జంగిరెడ్డి, యాదవులు, నక్కమోని నాగరాజు,చాట జంగయ్య, నర్సింహ్మా, యాదయ్య, మల్లేష్, సత్తారి, వెంకటయ్య, మల్లేష్, మహేష్, కడారి వెంకటయ్య, సాయి,శ్రీశైలం, మహేష్, నక్కమోని యాదగిరి,మల్లేష్, రామకృష్ణ, లక్ష్మణ్, జంగయ్య, గణేష్, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల్లో నిలిచిన వ్యక్తి కామ్రేడ్ మాదగోని నరసన్న

## ..బంగారుగడ్డలో ఘనంగా 25వ వర్ధంతి

**చండూరు రూరల్,29ఆగష్టు,ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు ముద్దు బిడ్డ పేద ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు అమరజీవి కామ్రేడ్ మాదగోని నరసన్న అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నల్పరాజు రామలింగయ్య అన్నారు. మాదగోని నరసింహ



25వ వర్ధంతి సందర్భంగా చండూరు మండలం బంగారిగడ్డ ఎక్స్ రోడ్ వద్ద ఉన్న ఆయన స్థూపానికి రామ లింగయ్య, నలపరాజు సతీష్‌కుమార్‌లు పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం పాటు పడిన వ్యక్తి నరసింహ అని ,చండూరు మండలంలో పార్టీ బలోపేతం చేసినవారిలో ఒకరన్నారు. నిరంతరం పేద ప్రజల హక్కుల కోసం పోరాడిన నాయకుడని ,ఆయన ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు మండల కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య,బొడ్డు వెంకటేశ్వర్లు, బంగారుగడ్డ మాజి సర్పంచులు బోయపల్లి జంగయ్య,భిక్ష-మయ్య,మాజి జెడ్పీటిసి మాదగోని విజయలక్ష్మి,మండల పార్టీ కార్యవర్గ సభ్యులు తిప్పర్తి రాములు, దోటి వెంకన్న,బండమీది వెంకటేశం,గంట రమేష్,సిహెచ్ ఉషయ్య, బంగారిగడ్డ సిపిఐ శాఖ కార్యదర్శి పల్లె నరసింహ,నాయకులు పల్లె శంకరయ్య, మాదగోని అరుణ్‌గౌడ్, కొండ్రెడ్డి సాయి,జక్కలి పరమేశ, మాదగోని వెంకటేశం,మాదగోని శ్రీశైలం,తలారి ముత్తయ్య,బోయపల్లి శివలింగం, కాటపల్లి శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# చామలపల్లిలో ఘనంగా బోనాలు

**చండూరు రూరల్,29ఆగష్టు,ప్రభాతవార్త:** శ్రావణ మాసంలో బోనాల కార్యక్రమాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని చామలపల్లి గ్రామంలో బుధవారం అంగరంగ వైభవంగా బోనాల పండుగను నిర్వహించారు.బోనాల సందర్భంగా ఆడపడుచులందరూ తమ కుటుంబ సభ్యులు అంతా సుఖ సంతోషాలతో ఉండా,పసిడి పంటలు పండాలని భగవంతుడిని కోరుకుంటేఊ గ్రామ దేవతలకు ,అదేవిదంగా గత సంవత్సరం మొక్కుకున్న కోరికలను ఈ సంవత్సరం శ్రావణమాసంలో నైవేద్య రూపంలో అమ్మవారి సమర్పించి తమ మొక్కులు నెరవేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆడపడుచులు మహిళలు గ్రామ దేవతలకు కొబ్బరి కాయలు, నైవేద్యం, నూతన వస్త్రాలను ముత్యాలమ్మ,శ్రీ రేణుకా ఎల్లమ్మ,బొడ్రాయి తదితర గ్రామ దేవతలకు సమర్పించి చల్లగా చూడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మణిపాల్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కలకొండ వెంకటయ్య, కాటం రవి,కాటం మల్లయ్య,వెల్దండ శ్రీనివాస్‌రెడ్డి, నేర్లకంటి వెంకన్న, కంచరకుంట్ల అనిల్‌రెడ్డి,పగిళ్ల అంజయ్య,అలిశెట్టి కొండల్, మల్లిఖార్జున్ ,గ్రామ పెద్దలు,మహిళలు పాల్గొన్నారు.






# నాంపల్లి పిహెచ్‌సిలో పిల్లలకు వైద్య పరీక్షలు



## ..మండల వైద్యాధికారులు

**నాంపల్లి,29ఆగస్ట్,ప్రభాతవార్త:** నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోషకాహార లోపానికి గురైన పిల్లలకు గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. శ్యామ్-మామ్ పిల్లలను గుర్తించి వారికి సరైన పోషకాహారాన్ని అందించాలని మండల వైద్యాధికారులు డాక్టర్ ఇజ్రత్,డాక్టర్ తరుణ్‌లు తల్లి దండ్రులకు సూచించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి తరుణ్ మాట్లాడుతూ శ్యామ్-మామ్ పిల్లలకు సరైన పోషకాహారం అందించాలని ,పోషకాహార లోపంతో పిల్లలు అనారోగ్యం పాలవుతారని అన్నారు.పిల్లలకు పోషకాహారం అందించాలని అంగన్వాడీ టీచర్లను,పిల్లల తల్లిదండ్రులను కోరారు.36 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు,తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# తహసీల్దార్ లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు

## రెండు మండలాలకు ఇన్చార్జ్‌గా ఒక్కరే తహసీల్దార్

## ...తహసీల్దార్‌కోసం ఎదురు చూపులు



**చందంపేట,29ఆగష్ట్,ప్రభాతవార్త:** తహసీల్దార్‌లేక వివిద సమస్యల పరిష్కారానికై రెవెన్యూ కార్యాలయానికి వెళ్లిన చందంపేట ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వివరాల్లోకి వెళితే చందంపేట మండల తహల్దార్ శ్రీనివాస్ మండలంలో విధులు నిర్వహిస్తున్నారు.కాగా నేరుడు గొమ్ము ఇంచార్జ్‌గానే కాకుండా,ఆయనను తిరుమలగిరి సాగర్‌కి డ్యూటి వేశారు. చందంపేట మండలానికి చెందిన తహసీల్దార్‌ను అదనంగా రెండు మండలాలకు ఇంచార్జ్‌గా నియమించడంతో స్థానికంగా వివిద సమస్యల పరిష్కారంపై రెవెన్యూ కార్యాలాయానికి వచ్చే ప్రజలు తహసీల్దార్ ఎప్పుడు వస్తారా అని ఎదురు చూస్తున్నారు.మండలంలో ప్రజలు తమ పనులు మానివేసి తహసీల్దార్ కార్యాలయం ముందు పడిగాపులు కాస్తూ ఆర్జీలను సమర్పించడానికి తహసీల్దార్ కోసం ఎదురు చూస్తూ ఉన్నారు.సమయం దాటిపోతే పనులు అవుతాయోలేదోనని ఆంధోళన చెందుతున్నారు.

# ప్రజల తెలుగును నిలబెట్టిన గిడుగు

**నకిరేకల్ 29 ప్రభాతవార్త**

మన భాషా సాహిత్యాలు పండితుల పాషాణ ఫణితిలో వాటి లక్ష్యాలకు దూరంగా ప్రయాణిస్తున్నప్పుడు ప్రజల వ్యవహారంలో తెలుగు వర్ధిల్లాలని కలగన్న మేధావి వాడుక భాషకు రచనల్లో పట్టంకట్టి శ్రామికుల తెలుగుకు జేకొట్టిన మహానీయుడు గిడుగు వెంకటరామమూర్తి అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు. గురువారం కళాశాల తెలుగు విభాగం నిర్వహించిన గిడుగు వేంకట రామమూర్తి జయంతి తెలుగు భాషా దినోత్సవ కార్యక్రమానికి డా.బెల్లి యాదయ్య అధ్యక్షత వహించి ప్రసంగించారు. గిడుగు రామమూర్తి తెలుగు వారందరికి ప్రాతస్మరణీయుడని భాషా సంస్కర్తగా సవరభాష వ్యాకర్తగా భాషా రంగంలో గిడుగు చేసిన కృషి అపారమైందని ఇవాళ మన తెలుగు భాష సాహిత్యాలు ప్రజాస్వామికంగా కొనసాగడానికి గురజాడతో కలిసి ఆనాడు రామమూర్తి పంతులు నడిపిన వ్యవహారిక భాషోద్యమమే దోహద పడిందని అందుకే గిడుగు జన్మదినాన్ని తెలుగు భాషా దినోత్సవంగా ప్రపంచం నలుమూలల్లోని తెలుగు వాళ్లంతా పండుగలా జరుపు కుంటున్నారని ప్రధానాచార్యులు, అధ్యాపకులు గిడుగు సేవలను కొని యాడారు. సభా కార్యక్రమానికి హిస్టరీ అధ్యాపకులు హబీబ్ పాషా



అనుసంధానకర్తగా వ్యవహరించగా అధ్యాపకులు నాగు ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాస్,హరిత, శంకర్, మధుసుదన్‌రెడ్డి, నర్సింహచారి, శివశంకర్, శ్రీను, ఉపేందర్, సతీష్, కార్యాలయ సిబ్బంది వెంకన్న, సయ్యద్, సుదర్శన్, కార్తిక్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక విశ్రాంత తెలుగు పండితులు, కవి యానాల ఇంద్రసేనారెడ్డిని తెలుగు భాషా సాహిత్యాలకు చేసిన సేవలను గుర్తిస్తూ కళాశాల తరఫున ఘనంగా సన్మానించారు. ఇంద్రసేనారెడ్డి తెలుగు గొప్పతనాన్ని వివరిస్తూ వినిపించిన కవితలు సభను అలరించాయి.

## కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన - జడ్ఓ

**విద్యార్థులకు కల్పించే వసతుల నాణ్యతలోపంపై ఆగ్రహం**



**నార్కట్‌పల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త** హాస్టల్ విద్యార్థులకు , కళాశాల మరియు స్కూల్ విద్యార్థినులకు టాయిలెట్లకు సంబంధించి శుభ్రతాలేమి, మరియు అస్తవ్యసత ంగా ఉన్న శానిటేషన్‌పై గురుకుల పాఠశాల మరియు కళాశాల జడ్ఓ విద్యావాని ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువరాం ఆమె నార్కట్‌పల్లి మండలం చిన్ననారాయణపురంలో నడుస్తున్న కట్టంగూరు గురుకుల పాఠశాల మరియు కళాశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.స్కూల్ మరియు హాస్టల్ పరిసరాలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు.విద్యార్థులకు సంబంధించి కళాశాల మరియు స్కూల్ విద్యార్థినిలకు టాయిలెట్లకు సంబందించి శుభ్రంగా లేవని, శానిటేషన్ విషయంలో కాంట్రాక్టర్ కొండలు పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇదే విధంగా కొనసాగిస్తే తక్షణమే ఉన్న భవనాన్ని మార్చి వీలైనంత త్వరగా మరో భవనానికి మార్చాలని , అకరొర వసతులు ఉన్న భవనంలో 600 మంది పిల్లల జీవితాలను ఉంచలేమని ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సజియా, కృష్ణ వేణి, పేరెంట్ కమిటి చైర్మన్ కోక చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి కొమ్ము యాదగిరి మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి - రిజిస్ట్రార్

*నార్కట్‌పల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త*



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరిక దారుఢ్యాన్ని, చురుకుదనాన్ని, సామాజిక జీవనానికి తోడ్పడంతోపాటు ప్రపంచ వేదికలపై నిలబెట్టగలిగే అద్భుత రంగంగా మాహాత్మాగాంధి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ అల్వాల రవి అభివర్ణించారు.గురువారం హాకీ మాంత్రికుడు మేజర్ ధాన్‌చంద్ జయంతిని పురస్క రించుకుని జరుపుకునే జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ బోర్డ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ధ్యాన్‌చంద్ జీవితం నేటి తరం విద్యార్థులకు, క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని , ఆయన జీవితంలో ఎన్నో కష్టాలకు, నష్టాలకు, అవమానాలకు సైతం చలించకుండా కేవలం తన లక్ష్యంపైనే గురిపెట్టి అనుకున్నది సాధించి భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు.విద్యార్థులు విశ్వవిద్యాలయంలో క్రీడల పరంగా కల్పించే అవకాశాలను సద్వినియోగ పరుచుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఓఎస్‌డి కొప్పుల అంజిరెడ్డి, స్పోర్ట్స్ బోర్డు డైరెక్టర్ డా॥ హరీష్ కుమార్, వ్యాయామ అధ్యాపకులు డా॥మురళి, డా॥శ్రీనివాస్ రెడ్డి తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అన్ని వసతుల కల్పనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

*నార్కట్‌పల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలలు మరియు గురుకులాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు అన్ని వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ఇస్తున్న నిధులకు తోడుగా దాతలు కూడా తమ వంతు సహకారాన్ని అందించాలని ఆసర స్వచ్ఛంద సేవా సస్థ చైర్మన్ మేడి హరికష్ణ అన్నారు.గురువారం మండలంలోని చిన్ననారాయణపురం గ్రామంలో నిర్వహిస్తున్న సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలకు ఆయన ట్యూబ్‌లైట్లు మరియు కుర్చీలను పాఠశాల ప్రిన్సిపల్‌కు అందించి మాట్లాడారు.ప్రతి విద్యార్థి చదువుతో ఆపటు క్రీడల్లో కూడా రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించి వారి తల్లిదండ్రులకు మరియు పాఠశాలకు మంచి పపేరు తేవాలని అన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శమంతకమని, ఉపాధ్యాయులు కృష్ణవేణి, పావని, నాగలక్ష్మి, షాజియా, మమత, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన సేవలను అందించాలి

*నార్కట్‌పల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త*

వినియోగదారులకు నాణ్యమైన పరిశుభ్రమైన సేవలను అందించి వ్యాపారంలో అభివృద్ధి చెందాలని నార్కట్‌పల్లి ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని నల్లగొండ రోడ్డు వద్ద బ్లాక్ హుడ్ కాఫీ సేంటర్‌ను ఆయన ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, సిలివేరు గిరి తదితరులు పాల్గొన్నారు.






## కర్నాటి కాటమయ్య గౌడ్‌కు నివాళులు

*నకిరేకల్ 29 ప్రభాతవార్త*



నకిరేకల్ మున్సిపాలిటీ 18వ వార్డుకు చెందిన కర్నాటి కాటమయ్య గౌడ్ బుధవారం నాడు అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న కొండ శ్రీను గౌడ్ నకిరేకల్ మున్సిపాలిటీ 7వ వార్డు కౌన్సిలర్ గురువారం వారి స్వగృహంలో కర్నాటి కాటమయ్య గౌడ్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు రూ.5000 కి.శే. కొండ నాగయ్య గౌడ్ ట్రస్టు ద్వారా ట్రస్టు చైర్మెన్ కొండ శ్రీను గౌడ్ అందించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ జానయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి రాచకొండ వెంకన్న గౌడ్, చౌగోని సైదులు గౌడ్, చౌగోని లక్ష్మినారాయణ గౌడ్, రాచకొండ శ్రవణ్‌కుమార్ గౌడ్, బండపల్లి శ్రీనివాస్ గౌడ్, కొండ శ్రీను గౌడ్, గుడుగుంట్ల సైదులు గౌడ్, కక్కిరేణి శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నాటి కుటుంబానికి ఆర్థికసాయం

*నకిరేకల్ 29 ప్రభాతవార్త*



నకిరేకల్ పట్టణంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కర్నాటి కాటమయ్య గౌడ్ అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి దహన సంస్కారానికి 5000 రూపాయలు ఆర్థికసాయం అందజేసి కుటుంబ సభ్యులను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవిందర్ పరామర్శించారు.

## ఘనంగా బోనాల ఉత్సవాలు

*నార్కట్‌పల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త*



శ్రావణ మాసం సందర్భంగా నిర్వహించే బోనాల ఉత్సవాలను మండలంలోని అన్ని గ్రామాలలో ఎంతో ఆనందోత్సాహాలతో నిర్వహించు కుంటున్నారు. మండలంలోని గోపలాయిపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో ప్రజలు ఎంతో భకి శ్రద్దలతో బోనాలు ఎత్తి అమ్మవారిని స్మరించుకుంటూ కాలనీ వాసులంతా ఒకే సారి జాతరగా ఉత్సవాలలో పాల్గొన్నారు.భజనలు, ఆటపాటలతో చిన్నా పెద్ద అందరూ ఉత్సవాలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లె పరమేశ్, నాయకులు అల్లి నర్సింహ, కేదారపు గోవర్ధన్, అల్లె సారయ్య, లచ్చయ్య,గోసుల సుదర్శన్, శంకర్, పట్టేటి రవి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి





పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

అవసరం లేకున్నా కేసులను రెఫర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకోని వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో పాటు మున్సిపల్ పంచాయతీ అధికారులు రానున్న మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వైద్యాధికారులు, ప్రత్యేక అధికారులు తదితరులతో సీజనల్ వ్యాధులు, ఇతర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జ్వరాలపై ఆయన మాట్లాడుతూ ఏ గ్రామం, ఏ ప్రాంతం నుండి ఎక్కువగా జ్వరాలు వస్తున్న వాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. ఆశా, అంగన్‌వాడీతో పాటు ఏఎన్ఎంలు వారికి కేటాయించిన విధుల సమయంలో గ్రామంలోనే ఉండాలని ఒకవేళ నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జ్వరాలకు సంబంధించి రిజిస్టర్‌ను నిర్వహించాలని జ్వరాలు ఎక్కువగా వచ్చే గ్రామాలు, పట్టణాలలో ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఆయా ప్రాథమిక వైద్య ఆరోగ్య సెంటర్లలోని పనిచేసే శానిటేషన్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది డాక్టర్లు రోగులతో దురుసుగా ప్రవర్తించవద్దని ఎవరైనా అలా ప్రవర్తించినట్లయితే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్‌కు ఫిర్యాదు అందినట్లయితే ఉద్యోగం నుండి తొలగిస్తామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 18004251442 నెంబర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా కొన్ని ఆస్పత్రుల నుండి లేదా నేరుగా జిల్లా కేంద్ర ఆస్పత్రికి కేసులను రెఫర్ చేస్తున్నారని చికిత్స కేసులు, అవసరం ఉన్న కేసులు మాత్రమే రెఫర్ చేయాలని ప్రత్యేకించి ఆశా వర్కర్లు ఎట్టి పరిస్థితులలో నేరుగా జిజిహెచ్‌కు కేసులు రెఫర్ చేయకూడదని ఆదేశించారు. వైద్యాధికారులు అవసరమైతే వారి ప్రాంతాలలో జ్వర సర్వే నిర్వహించాలని వచ్చే డిసెంబర్ వరకు పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆయన పునద్ఘాటించారు. పనిచేసే ఉద్యోగులు ఎవరు గైర్హాజరు కావద్దని విధులలో ఉన్న సమయంలో కష్టపడి పనిచేయాలని అన్నారు. రిఫర్ చేసే కేసులకు సంబంధించి తక్షణమే ఒక వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేస్తున్నామని 15 రోజులకు ఒకసారి రిఫరల్ కేసులపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ మాతృనాయక్, ప్రభుత్వ వైద్య కళాశాల హెచ్ఓడి స్వరూప, ప్రత్యేక అధికారులు, జిల్లా ప్రధాన అసుపత్రి సూపరిండెంట్, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, ఏరియా ఆసుపత్రి డాక్టర్లు వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# ప్రభుత్వ పాఠశాలల పట్ల చిన్నచూపు పోవాలి

ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యున్నత స్థానాల్లో ఎంతోమంది ఉన్నారు

రాష్ట్ర రోడ్లు, భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

*నల్లగొండ 29 ప్రభాతవార్త*

సమాజంలో ప్రభుత్వ పాఠశాలల పట్ల చిన్నచూపు పోవాలని రాష్ట్ర రోడ్డు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని బొట్టుగూడలో మూడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ పాఠశాల నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ బొట్టుగూడ పాఠశాలకు ఎంతో పేరు ప్రతిష్టలు ఉన్నాయని 1952లో ప్రారంభమైన ఈ పాఠశాలలో అనేకమంది మేధావులు, ఇంజనీర్లు, అధికారులు డాక్టర్లు చదువుకున్నారని అలాంటి పాఠశాల అద్దె భవనంలో ఇరుకు గదుల్లో నిర్వహించడం తమను కలిచివేసిందని దీనిని దృష్టిలో ఉంచుకోని ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా మూడు కోట్ల రూపాయలతో బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలను నిర్మించేందుకు నిర్ణయించినట్లు తెలపారు. గతంలో కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి జూనియర్ కళాశాలకు సైతం నూతన భవనం నిర్మించిన తర్వాత కళాశాల విద్యార్థుల సంఖ్య 3000కు పెరిగిందని పాఠశాలలు, కళాశాలల్లో అన్ని వసతులు కల్పిస్తే సహజంగానే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని అన్నారు. జిల్లాలో 250 ఎకరాల్లో మహాత్మ గాంధీ యూనివర్సిటీని చేపట్టడం జరిగిందన్నారు. సెప్టెంబర్ 12న నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించనున్నట్లు తెలిపారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో సైతం 20 కోట్ల రూపాయలతో స్కిల్



డెవలప్‌మెంట్ సెంటర్‌ను నిర్మిస్తున్నామన్నారు. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాబోయే పదవ తరగతి పరీక్షల్లో పదికి పది జిపిఏ సాధించాలని 10:10 జిపిఏ సాధించిన వారికి తన సొంత ఖర్చులతో 50 వేల రూపాయలు బహుమతిగా ఇస్తానని, 9.7 జిపిఏ సాధించిన వారికి 30 వేల రూపాయలు, 9.5 జిపిఏ సాధించిన వారికి 20 వేల రూపాయలు నగదును మంత్రి ప్రకటించారు. ఫిబ్రవరి లోపు పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలని రెండు రోజుల్లో పాఠశాల విద్యార్థులకు తన సొంత నిధుల ద్వారా బూట్లు అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులను దత్తత తీసుకోని పదికి పది జిపిఏ సాధించే విధంగా చూడాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, డిఈఓ భిక్షపతి, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల హెడ్‌మాస్టర్ శంకరయ్య పాల్గొన్నారు.

# ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

*నాగారం 29 ప్రభాతవార్త*

నాగారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని సూచించారు. మిధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఆసుపత్రి సిబ్బంది స్టాఫ్ నర్స్ సుజాత, ల్యాబ్ టెక్నిషియన్ ప్రవీణ్‌కుమార్, హెల్త్ అసిస్టెంట్ యాదగిరి తదితరులు ఉన్నారు.



# వ్యాయామ ఉపాధ్యాయుల అధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం

*హాలియా, ప్రభాతవార్త. అగష్టు 29:*



జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని అనుముల మండల వ్యాయామ ఉపాధ్యాయుల అధ్వర్యంలో గురువారం హాలియాలోని అన్ని పాఠశాలల విద్యార్థులతో ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈసంద ర్భంగా ప్రధాన సెంటర్‌లో ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్‌పీహెచ్‌ఎస్ పీడీ వెంకట్‌రాంరెడ్డి, సీనియర్ వ్యాయామ ఉపాద్యాయులు చెన్నుపాటి డొనిమిక్, యడవల్లి రాంబాబు, అనుముల మండల వ్యాయామ ఉపాధ్యాయులు కాకునూరి రమేష్, బుయ్య పరమేష్, అన్ని పాఠశాలల వ్యాయామ ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ భాషలన్నింటికన్నా తెలుగుభాష గొప్పది

*హాలియా, ప్రభాతవార్త. అగష్టు 29:*



దేశ భాషలన్నింటికన్నా తెలుగు భాష గొప్పదని, ప్రతి మనిషిలోని 56 నాడులు స్పందించడానికి గల కారణం తెలుగు బాష అనిన హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు అద్యాపకులు ఎన్.సంజీవరెడ్డి అన్నారు. గురువారం హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు భాష దినోత్సవాన్ని, జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఉమ్మడిగా ఒకే వేదికపై సిలువేరు లింగమూర్తి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రాచీన భాషలన్నింటిలో తెలుగు భాష ఒకటని, క్రీడలు మానసిక ఉల్లాసానికి పెట్టింది పేరు అని, క్రీడల వల్ల మానసిక,శారీరక దృడత్వం ఏర్పడుతుందన్నారు.కార్యక్రమంలో హరికృష్ణ,శిల్పా,అదిరెడ్డి,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# బొల్లం మల్లయ్య యాదవ్ అసత్య ప్రచారాలు మానుకోవాలి

*కోదాడ ప్రభాతవార్త:*



కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలను అని రంగాల్లో అభివృద్ధి చేస్తూ రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గాలుగా నిలుపుకున్న మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిలపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు తెలిపారు. గురువవారం పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు చందు నాగేశ్వరరావు, రావెళ్ల కృష్ణారావు, కౌన్సిలర్ ఎండి.ఫాతిమా కాజా, నెమ్మాది దేవమని, పారా వెంకటేశ్వర్లు, మైలారపు శెట్టి భాస్కర్, కందరబోయిన పెదవేలాద్రి, పసుపులేటి నరసింహారావు, సుంకర నాగయ్య, లైటింగ్ ప్రసాద్, ముస్తఫా, చింతపండు నరసింహారావు, చందు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై అగాయిత్యాలకు పాల్పడితే కఠినంగా శిక్షించాలి



**–ఈవ్ టీజింగ్‌ను అరికట్టడానికి షీ టీమ్స్ బాగా పని చేయాలి**

**–ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి**

**కోదాడ ప్రభాతవార్త:** ఈవ్ టీజింగ్ అరికట్టడానికి షీ టీమ్స్ బాగా పనిచేయాలని స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలో కోదాడ సబ్ డివిజన్ స్థాయి పోలీస్ షీ టీమ్స్ కార్యాలయాన్ని ఆమె సూర్యాపేట ఎస్పీ సన్ నరపీత్ సింగ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కోదాడ పట్టణంలో వమిళలకు భద్రత కల్పించడంలో భాగంగతా షీ టీమ్స్ కార్యాలయాన్ని ప్రారంభించడం చాలా మంచి పరిణామం అని పోలీసు శాఖకు అభినందనలు తెలిపారలు. మహిళలపై జరుతున్న ఈవ్ టీజింగ్‌ను సమర్థవంతంగా అణచివేయాలని, మహిళలు స్వేచ్ఛగా తిరిగే వాతావరణం కల్పించాలని పోలీసులను కోరూరు. ఇంట్లో, పనిచేసే చోట, కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో ఏదోరకంగా ఆడవారికి అవమానం జరుగుతూనే ఉన్నది. దాడులు జరుగుతూనే ఉన్నవి అని, సంస్కృతి మారాలని ఒక మహిళగా ఆవేదన వ్యక్తం చేశారు. మహిళను గౌరవించాలి, ఆమెకు తగిన ప్రాధాననయం ఉండాలని అన్నారు. మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారిని గమనించి కఠన చర్యలు తీసుకోవాలని కోదాడ పట్టణంలో నియోజకవర్గంలో ఈవ్ టీజింగ్ లేకుండా చేయడంలో షీ టీమ్స్ బాగా పని చేయాలని కోరారు. ఫిర్యాదులపై త్వరగా స్పందించి బాధిత మహిళలకు భరోసా కల్పించాలని కోరారు. కళాశాలలు, కాలనీలు, అపార్ట్మెంట్స్, గ్రామాల్లో మహిళా భద్రత, షీ టీమ్స్ కార్యకలాపాలను విస్తృతంగా అవగాహన కల్పించాలని స్థానిక పోలీసులను, మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

**–జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ మాట్లాడుతూ..**

జిల్లాలో సూర్యాపేట కేంద్రంగా షీ టీమ్స్ పని చేస్తున్నాయని, మెరుగైన భద్రత కల్పించడం ఈవ్ టీజింగ్ అరికట్టడానికి కోదాడ సబ్ డివిజన్‌లో కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో మహిళా భదత్రకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామ, పూర్తిస్థాయి రక్షణ కల్పించడం పోలీసు లక్ష్యం అన్నారు. షీట్స్ సిబ్బంది కళాశాలలు, కాలనీల్లో మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈవ్ టీజీంగ్ జరిగే ప్రాంతాలు గురించి చేసే ఆకతాయిలు గుర్తించి కేసులు నమోదు చేస్తామని అన్నారు. మహిళా దాడులకు సంబంధించి మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని కోరారు. అవసరాన్ని బట్టి ఫిర్యాదురారు యొక్క వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఫిర్యాదు చేయడానికి 8712686056 నెంబర్‌కు ఫోన్ చేయవచ్చు, అలాగే డయల్ 100 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చే అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల, కోదాడ డీఎస్పీ శ్రీధర్ ంరెడ్డి, సీఐలు రజిత రెడ్డి, రాము, చరమంద రాజు, రామకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ




## బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభం

*నడిగూడెం, ఆగస్టు 29, ప్రభాతవార్త:*



నడిగూడెం మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో గురువారం జరిగినటువంటి భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు - 2024, బీజేపీ నడిగూడెం మండల అధ్యక్షుడు దున్న సతీష్ అధ్యక్షతన సభ్యత నమోదు కార్యశాల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ నియోజకవర్గ కో-కన్వీనర్ బోలిశెట్టి కృష్ణయ్య పాల్గొని మాటాల్డుతూ.. బీజేపీ పార్టీని సంస్థగతంగా నిర్మించడానికి, పార్టీని బలోపేతం చేయడానికి పార్టీ పిలుపుమేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అత్యధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ కన్వీనర్ నారాయణ, ఓరుగంటి కిట్టు, మండల ఉపాధ్యక్షులు ఎస్‌కే.లతీఫ్, బండారు శోభారాణి, మండల ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, చిలక బాలకృష్ణ, వీరన్న గౌడ్, నూక పొంగు ఆనంద్, రెడ్డిపల్లి రాముడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

*నడిగూడెం, ఆగస్టు 29, ప్రభాతవార్త:*



స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ సిహెచ్.వాణి, ఉపాధ్యాయులు మేజర్ ధ్యాన్చంద్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి హాకీలో ఎన్నో విజయాలను అందించారని, ఆయన సేవలు మరువలేని అన్నారు. క్రీడాకారులు ఆయనను పూర్తిగా తీసుకోవాలన్నారు. ఒలంపిక్స్ క్రీడల్లో గోల్డ్ మెడల్స్ సాధించేందుకు ఆయన ప్రదర్శించిన ఆట చూసే వారిని ఆకట్టుకున్నారు. మంచి క్రీడాకారుల తయారు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, సుధా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా భోజనశాల ప్రారంభోత్సవ వేడుకలు

**నడిగూడెం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** నడిగూడెం సాయిబాబా మందిరం ప్రాంగణంలో దాతల దాతృత్వంతో నిర్మించబడిన శ్రీ సాయి భోజనశాల ప్రారంభోత్సవ మహోత్సవం దాతల చేతుల మీదుగా వైభవంగా నిర్వహించబడింది. అంతకుముందు సాయిబాబాకు పంచామృతాలతో అభిషేక కార్యక్రమం ప్రత్యేక పూజలు సత్సంగం నిర్వహించారు. అనంతరం భోజనశాల నిర్మాణానికి వితరణ చాటుకున్న దాతలను సత్కరించారు. సాయి ప్రతిమతో కూడిన మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు పసుపులేటి బిక్షం, యాదగిరి, అట్లూరి సత్యనారాయణ రెడ్డి, బండారు నాగేశ్వరరావు, సేవా సమితి ట్రస్ట్ అధ్యక్ష కార్యదర్శులు మండవ వెంకటేశ్వరరావు, అనంతుల కృష్ణయ్య, మురళీ, మోహన శర్మ, మహేష్, ఉపేందర్, రాము, కృష్ణమూర్తి, దయాకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు. మందిర పూజారి రాజశేఖర్ శర్మ భక్తులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## 28 క్వింటాల పిడిఎస్ బియ్యం పట్టివేత

*మునగాల ప్రభాతవార్త:*



28 క్వింటాల పిడీఎస్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని వెంకటరాం పురం గ్రామ శివారులోని కోళ్ల ఫారం పక్కన ఉన్న షెడ్డు నందు గురువారం తెల్లవారుజామున పీడీఎస్ బియనయం మూటలు డ్రంప్ చేసి ఉన్నట్లు నమ్మదగిన సమాచారం రాగా స్థానిక ఎస్ఐ ప్రవీన్ కుమార్, సిబ్బంది వెళ్లి అక్కడ తనిఖీ చేయగా 64 ప్లాస్టిక్ బస్తాలలో పీడీఎస్ బియ్యం ఉండగా వాటిని పట్టుబడి చేసి స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఇట్టి పీడీఎస్ బియ్యాన్ని మండల పరిధిలోని నేలమర్రి గ్రామానికి చెందిన గఉడిపూడి నగేష్ అనే వ్యక్తి తక్కువ ధరకు కొనుగోలు చేసి వేరొక ప్రాంతానికి తరలించి అధిక ధరలకు విక్రయించి వ్యాపారం చేస్తున్నట్లు తమకు తెలియవచ్చిందని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## ప్రమాదవశాత్తు కాలువలో మునిగి గల్లంతైన వ్యక్తి

*మునగాల ప్రభాతవార్త:*



మండల పరిధిలోని నాగార్జునసాగర్ ఎడమ కాలువలో ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు మునిగి గల్లంతైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, ఆత్మకూర్ ఎస్ మండలం కేంద్రానికి చెందిన గొట్టెకొప్పుల గోపాల్ రెడ్డి(40) వృత్తికి లారీ ఓనర్, ఇతను కొంతకాలం నఉండి జగ్గయ్య పేటలో నివాసం ఉంటున్నాడు. తన స్వగ్రామమైన ఆత్మకూరు మండల కేంద్రం నుండి తిరిగి జగ్గయ్యపేటలో తన నివాసానికి వెళ్లే క్రమంలో మార్గమధ్యలో మునగాల వద్ద ఆగి ఎన్ఎస్పి కాల్వ వద్ద అయ్యప్పస్వామి టెంపుల్ ఎదురుగా ఈత కొట్టేందుకు కాలువలో దిగాడు. అయితే ప్రమాదవశాత్తు మునిగి గల్లంతయ్యాడు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సమాచారం తెలుసున్న మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని మృతుని వివరాలు తెలుసుకుని దర్యాప్తు చేస్తున్నారని అన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**నడిగూడెం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** హుజూర్నగర్ ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డికి గురువారం ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజ నేయులు బొకే అందించారు. అనంతరం పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టులు సమస్యలు, పరిష్కారం చేయాలని విన్నవించగా సానుకూలంగా స్పందించి నట్లు పీజేఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు తెలిపారు. త్వరలో జర్నలిస్టుటల సమస్యలు పురిష్కారం చేయనున్నట్లు హెల్త్ కార్డులు, ఇంటి స్థలాల సమస్య త్వరలో పరిష్కారం కానున్నట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే వ్యాధులను అరికట్టవచ్చు

*మునగాల ప్రభాతవార్త:*



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే వ్యాధులను ధూరం చేయొచ్చని జోనల్ మలేరియా ఆఫీసర్ విజయ్ కుమార్ అన్నారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కకేంనరదం రేపాల పరిధిలోని తాడువాయి గ్రామాన్ని సందర్శించారు. వర్షాలు కురుస్తున్నందు వల్ల సీజనల్ వ్యాధులు ప్రజలు పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. దోమల పుట్టకుండా, కుట్టకుండా నీటి నిల్వలను లేకుండా చూసుకోవాలని దోమల వ్యాప్తిని అరికట్టి ప్రజలు జ్వరాల బారిన పడకుండా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని తెలిపారు. సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేస్తున్నట్లు ప్రజలలో దోమకాటు ద్వారా వచ్చే వ్యాధుల పట్ల చైతన్యం చేస్తున్నట్లు తెలియజేశారు. తాడువాయి గ్రామంలో డెంగ్యూ వ్యాధి గ్రస్తులను, జ్వర పీడితులను, వీధుల్లోని పారిశుద్ధాన్ని పరిశీలించారు. వీరి వెంట జిల్లా అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ మోతిలాల్, సబ్ యూనిట్ ఆఫీసర్ సురేందర్, రాజు, అనంతరం జ్వరపీడితులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో పారిశుద్యాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవఖాన వైద్యాధికారి వైష్ణవి, ఎంపీఓ శ్రీనివాస్, నోడల్ పర్సన్ లింగం రామకృష్ణ, ఏఎన్ఎంలు సుచరిత, మమత, ఆశా కార్యకర్తలు, కలమ్మ, మయూరి తదితరులు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని ధర్నా

**నడిగూడెం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం నడిగూడెం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం రుణమాఫీ విషయంలో షరతులు పెట్టడం సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బెల్లకొండ సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, ముసుకు వీరస్వామి, బొడ్డు ప్రసాద్,రాంబాయిలు, ఒప్పమ్మ తదితరులు పాల్గొన్నారు.



# పాలశీతలీకరణ కేంద్ర నిర్మాణాన్ని అపాలి

### -మాజీ ఎంపిటిసి ఇస్లావత్ సుజాతబాలునాయక్

మిర్యాలగూడ,అగస్టు 29 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ గ్రామపంచాయతీ శివారులో నిర్మిస్తున్న సంఘం పాలశీతలీకరణ నిర్మాణాన్ని అపాలని శ్రీనివాస్‌నగర్ మాజీ ఎంపిటిసి ఇస్లావత్ సుజాతబాలునాయక్ గురువారం జిల్లా పాలనాధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ శీతలీకరణ నిర్మాణ సమీపంలో అదర్శపాఠశాలతో పాటు, కేవలం 500మీటర్ల సమీంలోనే శ్రీనివాస్‌నగర్, దుబ్బతండా, డ్రీమ్‌సిటి, సామ్యతండా గ్రామాల్లో నివాసాలు ఏర్పరచుకొని జీవిస్తున్న అనేక కుటుంబాలు ఈశీతలీకరణ పరిశ్రమ విడుదలచేస్తున్న వ్యర్థాలతో పాటు కాలుష్యంతో జనజీవనం దుర్భరంగా మారుతుందన్నారు. గతంలో ఇక్కడ ఏర్పాటు చేసిన వెంకటేశ్వర డైరీ 50వేల లీటర్ల సామర్థ్యంతో నిర్వహించినప్పటికీఅది విడుదల చేస్తున్న కాలుష్య వ్యర్థాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, దానికి భిన్నంగా తప్పుడు సమాచారంతో ఉత్పత్తి సామర్థ్యాన్ని తప్పుగా చూపించిఅనుమతులు పొందిన ఈ పాలశీతలీకరణ పరిశ్రమ రెండున్నర లక్షల లీటర్ల సామర్థ్యంతో ఏర్పాటు



చేస్తున్నారని, అది విడుదల చేస్తున్న వ్యర్థాలు కాలుష్యంతోసమీపంలోనే తుంగపాడ్ బంధం జలాలు కలుషితమయే ప్రమాదం ఉందన్నారు. దీంతో సమీపగ్రామాల్లోని ప్రజలు తీవ్రమైన అనారోగ్యానికి గురై పశుపక్షాదులు, జీవరాసులకుతీవ్రంగా నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి ప్రజా అరోగ్యానికి భంగం కలిగించే ఈ పరిశ్రమ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని కోరారు.అమె వెంట భాణోత్ కృష్ణానాయక్, మాలోతు శ్రీనివాస్‌నాయక్, ధరావత్ అఖిల్‌నాయక్, రామావత్ రాజేష్‌నాయక్‌లున్నారు.

# ధ్యాన్ చందు స్పూర్తితో క్రీడాకారులు రాణించాలి

మిర్యాలగూడ, అగస్టు 29 ప్రభాతవార్త

ప్రపంచ గుర్తింపు పొందిన జాతీయ హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చందు స్పూర్తితో క్రీడాకారులు క్రీడల్లో రాణించాలని బకాల్‌వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు పంగా సైదులు, శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా గురువారం ధ్యాన్‌చందు జయంతిని పురస్కరించుకొని అయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా దూరం కాలినడకన నడిచివెళ్లిధ్యాన్‌చంద్ పాఠశాల విద్యనభ్యసించే క్రమంలో ఒక రాయిని కర్రతో కొట్టుకుంటూ పాఠశాల వరకు నడిచి వెళ్లేవాడన్నారు. అదే ప్రేరణతో ప్రపంచ దేశాలు గుర్తించేలాభారతదేశ కీర్తి ప్రతిష్టను దశదిశల చాటేలా హాకీ క్రీడలో విశేష ప్రతిభ కనబరిచారన్నారు. అయన జయంతిని పురస్కరించుకొని జరుపుకున్న జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు క్రీడల్లో రాణించాలని



ప్రతిణ పూనాలన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు నల్లమేకల వెంకయ్యముదిరాజ్ విద్యార్థిని విద్యార్థులకు క్రీడాంశాలపైనిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామివారికి సహస్రనామ ఫల పుష్పార్చన

హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్టు 29 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీశాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో గురువారం బహుళ ఏకాదశి సందర్భంగా స్వామి వారికి సహస్రనామ ఫల పుష్పార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమం, అన్నదాన కార్యక్రమానికి సహకరించిన మిర్యాలగూడకు చెందిన పులిపాటి వెంకటేశ్వర్లు, సుజాత, సాయినాథ్, స్నేహ, అఖిల, ఉమామహేష్‌లకు ఆలయ కమిటివారు కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం.పి.లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, ప్రదీప్‌శర్మ, ములుగు లింగం బాబు, సత్యావతి, అన్నపూర్ణ, రాజేశ్వరి, కామేశ్వరి, పూర్ణ, వీరస్వామి, గోవిందరెడ్డి, కిరణ్‌గౌడ్, రమేష్, ఉపేందర్, భక్తులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి

### - సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు శేఖర్‌రావు

నేరేడుచర్ల ఆగష్టు 29 ప్రభాతవార్త




కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల రుణమాఫీని ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా గురువారం నేరేడుచర్ల తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసిల్దార్ సురగి సైదులుకు వినతిపత్రం అందజేసిన సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటి నుండి డిసెంబర్ 202 3 వరకు రుణాలు తీసుకున్న రైతులందరికీ, బ్యాంకుల్లో సమస్యలు ఉండి రుణమాఫీ కాలేని రైతులందరికీ వెంటనే రుణమాఫీ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు కొదమగుండ్ల నగేష్, పార్టీ మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, కుంకు తిరపతయ్య, నీలా రామ్మూర్తి, మచ్చ సోమయ్య, అలవాల శ్రీదర్, ఎడ్ల సైదులు, మిర్యాల అంజి తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

# బిసి సంఘం బలోపేతానికి కృషి చేస్తా

### నాగేశ్వర్‌రావు

మిర్యాలగూడ, అగస్టు 29 ప్రభాతవార్త



బిసి సంఘం బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర సెక్రటరీ జక్కా నాగేశ్వర్‌రావు అన్నారు. గురువారం బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు అర్.కృష్ణయ్య చేతులమీదుగా రాష్ట్ర సెక్రటరీగా నియామకపత్రాన్ని నాగేశ్వర్‌రావు అందుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిసిలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం తన నియామకానికి సహకరించిన వెంకటేష్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు

# ఘనంగా హరికృష్ణ వర్ధంతి వేడుకలు

మిర్యాలగూడ, అగస్టు 29 ప్రభాతవార్త



స్వర్గీయ నందమూరి హరికృష్ణ 6వ వర్ధంతిని పట్టణ టిడిపి నాయకులు వడ్డెబోయిన శ్రీనివాస్ అధ్వర్యంలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ హరికృష్ణ రవాణాశాఖ మంత్రిగా ఉన్నప్పుడే అర్టీసిలో మహిళలను కండక్టర్‌గా నియమించడంజరిగిందన్నారు. రైతుల పక్షాన పోరాడిన యోధులు, పార్లమెంట్‌లో తెలుగు వాణి గళం వినిపించారన్నారు. దీరశాలి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, పార్టీ కార్యకర్తలకు అండదండగా ఉండే మహనీయకులు మన మధ్య లేకపోవడం భాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోపాలకృష్ణ, ఏచూరి అనంతరాములు, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర నాయకులు మచ్చా సైదులు, జయరాజు, పోగులసైదులుగౌడ్, చవల వెంకటేశ్వర్లు, రావిరాల నాగేందర్, కాంతచారి తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల వారీగా ఓటర్ల సవరణ సక్రమంగా నిర్వహించాలి

### - ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ

మేళ్లచెరువు ఆగష్టు 29 ప్రభాతవార్త



మండలంలోని కప్ప లకుంట తండా, హేమ్లతండా గ్రామాలలో గురువారం వార్డుల వారీగా ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాలను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ ఓటర్ల సవరణ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని కోరారు. తదుపరి పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని, అంగన్వాడి కేంద్రాలను, పారిశుద్ధ్య పనులను, మొక్కల పెంపకం పనులను, పల్లె ప్రకృతివనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో గ్రామ పంచాయితీ కార్యదర్శులు కొత్త ఉపేందర్, కనిశెట్టి నాగేంద్రబాబుతోపాటు పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎలాంటి షరతులు లేకుండా నిర్దిష్ట గడువులోగా రుణమాఫీ చేయాలి

మోతె,29ఆగస్ట్,(ప్రభాతవార్త):

2 లక్షల వరకు రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాగ్దానం ప్రకారం ఎలాంటి ఎలాంటి షరతులు లేకుండా నిర్దిష్ట గడువులోగా రుణమాఫీపూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు.గురువారం సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మోతె తహసీల్దార్ కార్యాలయంవద్ద రైతులతో పెద్ద ఎత్తున్న ఆంధోళన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ అమలులో అనేక నిబంధనలు విధించి రైతుల సంఖ్య కుదింపు చేయడం సరికాదని, షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.మంత్రులు రోజుకో ప్రకటన చేయడం వల్ల రైతుల్లో ఆంధోళన నెలకొన్నదని అన్నారు.వేలమంది రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. రేషన్ కార్డు నిబంధన తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు.తుది విడత గడువు ప్రకటించి ఆలోపు బ్యాంకులో అప్పు ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని, రైతు భరోసా వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని



కోరారు.అనంతరం వివిధ డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ సంఘమిత్రకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డి,మండల కమిటి సభ్యులు గుంటిగాని ఏసు, నాగం మల్లయ్య,చర్లపల్లి మల్లయ్య,బానోతు లచ్చిరాం నాయక్,సోమగాని మల్లయ్య, నాయకులు అండం వెంకటమ్మ, ఎల్లబోయిన రామ్మోహన్, మొగిలి ఉపేందర్,ఒగ్గు సైదులు,తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్,సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన


పెన్‌పహాడ్,29ఆగస్ట్,(ప్రభాతవార్త):



ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాలమేరకు స్థానిక ఎస్ఐ పెరిక రవీందర్ ఆధ్వర్యంలో మండలంలోని అనాజిపురం ఆదర్శ పాఠశాల ,కళాశాలలో సైబర్ నేరాలపై,గంజాయి,డ్రగ్స్,మత్తు మందులపై పోలీస్ కళా బృందంతో విద్యార్థిని విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సారధ్యంలో సైబర్ నేరాలపై గంజాయి,డ్రగ్స్,మత్తుమందులు,గుట్కాపై పటిష్టంగా పని చేస్తున్నామని తెలిపారు.ప్రతి గ్రామంలో స్కూల్,కళాశాలలో విద్యార్థులు,యువతీ యువకులకు వాటిపై అవగాహన కల్పిస్తూ ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని,సైబర్ మోసాలకు గురి కావద్దని అన్నారు.వ్యక్తిగత సమాచారం,బ్యాంకు వివరాలు ఎటిఎం పిన్ నెంబర్లు,ఇతరులకు తెలుపవద్దని,సోషల్ మీడియాలో బహిర్గతం చేయవద్దని అన్నారు.మెసేజ్‌లలో వచ్చే బ్లూ లింకులను అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని,సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.అలాగే రోడ్డు నియమనిబంధనలు తెలుసుకోవాలని,అతివేగంగా ప్రయాణి ంచవద్దనా న్నారు.వేధింపులుపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.వ్యక్తిగత ఫోటోలను డిపిలుగా పెట్టుకోవద్దని,యువత చెడు వ్యసనాల బారిన పడకుండా ,గంజాయి తదితర మత్తుపదార్థాలకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.యువత లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలన్నారు.సామాజిక మాధ్యమాలకు రక్షణగా సురక్షితమైన పాస్వర్డ్‌లు పెట్టుకోవాలని తెలిపారు.అనంతరం పోలీస్ కళాబృందంచే సాంస్కృతిక పాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఇన్చార్జ్ ప్రిన్సిపల్ షేక్ సలీం,అమర్ కుమార్,పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మురళిధర్‌రెడ్డి,కానిస్టేబుల్ బాలకృష్ణ,శ్రీనివాస్,కళాబృందం ఇన్చార్జ యల్లయ్య,గోవయ్య,గురులింగం,కృష్ణమాచారి, విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ సంస్థాగత పటిష్టతకు కృషి చేయాలి

త్రిపురారం,29ఆగస్ట్,(ప్రభాతవార్త):



ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న పలు అభివృద్ధి ,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని సంస్థాగతంగా పటిష్టపరచాలని పార్టీ సామాజిక మాధ్యమం జిల్లా కన్వీనర్ కటకం మల్లిఖార్జున్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం పార్టీ మండలాధ్యక్షుడు పొనుగోటి హరీష్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యశాలలో ఆయన మాట్లాడుతూ 2029లో తెలంగాణ అధికారమే లక్ష్యంగా పార్టీ ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని, అందులో భాగంగానే ప్రతి పోలింగ్ బూత్‌లో 200 మంది సభ్యులను చేర్పే లక్ష్యంతో పని చేయాలన్నారు.సభ్యత్వ నమోదులో నియోజకవర్గంలోనే మండలాన్ని ప్రథమస్థానంలో నిలిపేందుకు పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు,అనుమంధ మోర్చా అధ్యక్షులు ,సభ్యులు పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సిద్ధాంతి కృష్ణ,ధనుం జయ్,మహే ష్,సోమయ్య,రామకృష్ణ,రమేష్,హుస్సేన్,సంపత్ ,తదితరులు ఉన్నారు.

# లో వోల్టేజి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

## ..ఎమ్మెల్యే జయ వీర్‌రెడ్డి

త్రిపురారం,29ఆగస్ట్,(ప్రభాతవార్త):

వినియోగదారులకు నాణ్యమైన మెరుగైన విద్యుత్‌ను అందించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళుతున్నామని ,అందులో భాగంగానే లోవోల్టేజి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు నాగార్జున సాగర్ శాసన సభ్యులు కుందూరు జయవీర్‌రెడ్డి తెలిపారు.గురువారం మండల కేంద్రంలో రూ.4.5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 25 కెవి విద్యుత్ నియంత్రికను ఏఈ నాగేళ్ల రవీందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు 24 గంటల నిరంతర ఉచిత నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామని,సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. నియోజకవర్గంలో అవసరమున్నచోట విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి,విద్యుత్ సిబ్బంది,తదితరులు ఉన్నారు.



# సూర్యాపేట వార్త



# పాఠశాల అభ్యున్నతికి సహకారం అభినందనీయం

## ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి



మోతె,29ఆగస్ట్,(ప్రభాతవార్త):

ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి పాటుపడటం అభినందనీయమని కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి అన్నారు. గురువారం మండల పరిధిలోని సిరికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంప్యూటర్‌పై అవగాహన పెంచేందుకు గురువేద ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని అన్నారు.అనంతరం మాజీ ఉప సర్పంచ్ బొర్రా మధుసూదన్ కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి,మాజీ ఎంపిపి ముప్పాని ఆశా,మాజీ జెడ్పీటిసి పందిళ్లపల్లి పుల్లారావు,కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి,ఎంఈవో గోపాలరావు,గ్రామ శాఖ అధ్యక్షుడు కృష్ణారెడ్డి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతులనుండి ధరఖాస్తుల స్వీకరణ

పెన్‌పహాడ్,29ఆగస్ట్,(ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రైతు రుణమాఫీ పథకంలో భాగంగా 2023-24 సంవత్సరంలో తెల్ల రేషన్ కార్డు లేని రుణమాఫీ కాని రైతుల కుటంబ సభ్యుల ధ్రువీకరణ కొరకు రుణమాఫీ పోర్టల్‌లో కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయవలసి ఉందని గురువారం మండల వ్యవసాయ అధికారి బి. అనిల్ కుమార్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.రుణమాఫీ కాని రైతులు తమ కుటుంబంలోని సభ్యుల ఆధార్ కార్డులు,భూమి పాస్ పుస్తకం జీరాక్స్‌లతో వివరాలు పొందుపరిచి మండల వ్యవసాయ అధికారికి సమర్పించాలన్నారు. ఏ షెడ్యూల్లో చూపబడిన రెవెన్యూ గ్రామ పరిధిలోని గ్రామ పంచాయతీ రెవెన్యూ పరిధిలో ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఏపిజివిబి, ఎస్‌బిఐ,ఆ ంధ్రబ్యాంక్‌లలో లోన్ తీసుకున్న కుటుంబ సభ్యులు నిర్ధారణ కాని రైతులు శుక్రవారం గ్రామాలలోని రైతు వేదికకు వెళ్లి సంబంధిత అధికారులకు ఆధార్‌కార్డులు,పాస్ పుస్తకాల జీరాక్స్‌లను అందజేయాలన్నారు.

# చందుపట్ల నుంచి సికింద్రాబాద్‌కు బస్సు ప్రారంభం

**భువనగిరి రూరల్, ప్రభాతవార్త :**

చందుపట్ల నుంచి సికింద్రాబాద్ నుంచి బస్సును గురువారం ఉప్పల్ డిపో మేనేజర్ హరికిర్తి శ్రీనివాస్‌శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. చందుపట్ల గ్రామం నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు రోజువారీగా హైద్రాబాద్‌కు వెళ్తున్న క్రమంలో గ్రామ ప్రజుల పడుతున్నఇ బ్బందులు పలుమార్లు మా దృష్టికి వచ్చిన కారణంగా బస్సు ప్రారంభించామని పలుమార్లు మా దృష్టికి వచ్చిన కారణంగా బస్సును ప్రారంభించామని, ప్రతి రోజు మూడువిడతలుగా రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మందడి లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ చైర్మన్ బల్గూరి మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు చిన్నంపాండు, వల్లందాసు ఆదినారాయణ, మాజీ మార్కెట్ డైరెక్టర్ కంకల కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ బొక్క కొండల్‌రెడ్డి, పిట్టల వెంకటేష్, నోముల కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ బొక్క కొండల్‌రెడ్డి, పిట్టల



వెంకటేష్, నోముల కృష్ణారెడ్డి, సుబ్బూరి శ్రీశైలం, సురేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి -సీపీయం

**వలిగొండ, ప్రభాతవార్త :**

వ్యవసార రంగానికి సాగునీరు అందించే ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి కాలువల వెంట రైతులు వేసిన మోటార్లు, విద్యుత్ కనెక్షన్‌లను తొలగించాలని తెలంగాణ హై కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవడానికి రాఉష ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీయం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం చౌటుప్పల్ ఆర్డీవో నాగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులుమద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు మాట్లాడుతూ .. వలిగొండ మండల పరిధిలోని సంగెం, వర్కట్‌పల్లి, గోకారం, పొద్దుటూరు, ఎదుళ్ళగూడెం గ్రామాలకు చెందిన చిన్న,సన్నకారు పేద రైతులు ధర్మారెడ్డిపల్లి కాలువ ద్వారా ప్రభుత్వం విద్యుత్ అనుమతులు పొంది మోటార్లను బిగించి వ్యవసాయం చేసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇటీవల ఈ విషయంపై తెలంగాణ హై కోర్టు జిల్లా విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్‌లు ధర్మారెడ్డిపల్లి, పిల్లాయపల్లి, కాలువల వెంట ఉండబడిన విద్యుత్‌ను కనెక్షన్‌లు, మోటార్లను తొలగించాలని ఉత్తర్వులు జారీ చేయడం సరికాదని అన్నారు. వీటి ద్వారాఆధారపడి బతుకుతున్న అనేకమంది పేద, చిన్న సన్నకారు రైతుల జీవనోపాధిని దెబ్బతీయడమేనని దీన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కోర్టు ఇచ్చిన ఆదేశాల వల్ల అనేకమంది రైతులు తమ ఉపాధిని కోల్పోయితమ కుటుంబాలతో రోడ్డున



పడే అవకాశాలు కల్పించడమేని పొట్టదశలో ఉన్న వరి పంట పూర్తిగా దెబ్బతిని ఎండిపోయి రైతుల ఆత్మహత్యలు చేసుకోవాల్సి వస్తుందని, అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకునే విధంగా తక్షణ చర్యలు తీసుకుని పేద, చిన్న, సన్నకారు రైతు కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, కవిడే సురేష్, నాయకులు గూడూరు చిన్న బుచ్చిరెడ్డి, తూర్పునూరి శంకరయ్య, మంగ బాలయ్య, గుండు ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఏకాదశి పర్వదినం సందర్భంగా రాజాపేటలో నగర సంకీర్తన

### -పూలమాలల అలంకరణ దాత చల్లూరు బింగి శ్రీనివాస్ అలివేణి దంపతులు


**ఆలేరు ప్రభాతవార్త:**

ఏకాదశి పర్వదినం సందర్భంగా గురువారం రాజాపేట మండలంలో పలు గ్రామాలలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నగర సంకీర్తన కార్యక్రమాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలోని సకల దేవతామూర్తులకు పూలమాలలను చల్లూరు గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ బింగి శ్రీనివాస్ అలివేణి దంపతులు బింగి తేజస్విని బింగి శివ గణేష్ కుటుంబ సభ్యులు అందజేశారు. రాజాపేటలో శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో, రఘునాధపురం, చల్లూరు, కాల్వపల్లి, గ్రామాలలో మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం ఏక నామంతో ఏకాధవి విశేషమైన రోజు పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజాపేటలో ఉదయం నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. చివరగా ఆలయంలో శ్రీ భావానంద అష్టకం సామూహికంగా జరిగింది. భావానంద అష్టక పఠణం ద్వారా కలిగే మంచిని ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ, డాక్టర్ బోగ జ్ఞానేందర్, బిర్రు శ్రీనివాసులు, నంగునూరి రాజు, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. పూల మాలల అలంకరణ దాత బింగి శ్రీనివవాసులకు ఆలయం నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు.



## గవర్నర్‌కు వినతి పత్రం అందజేత

**ఆలేరు ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆలేరు మండల కేంద్రంలో కొలనుపాక జైన్ మందిర్, సోమేశ్వర ఆలయంకు హాజరైన సందర్భంగా గురువారం ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య ఆలేరు మున్సిపాలిటీ పలు సమస్యలు తీర్చాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలా గత ప్రభుత్వం ప్రతినెల పట్టణ ప్రగతి నిధులను విడుదల చేసిన విధంగా, ఈ ప్రభుత్వం కూడా నిధులు విడుదల చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని, కొత్తగా ఏర్పాటు చేసిన మున్సిపాలిటీలకు మున్సిపల్ కమీషనర్‌కు పోస్ట్ సాంక్షన్ లేనందున మున్సిపల్ జనరల్ ఉండి వేతనాలు పొందుతున్నారని, కొత్త మున్సిపాలిఈలను కమిషనర్ పోస్టులు మంజూరు చేసి ప్రభుత్వం ద్వారానే వేతనాలు చెల్లించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, పలు సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశామని తెలిపారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

## సిల్క్ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ సదస్సు

**భువనగిరి రూరల్, ప్రభాతవార్త :**



జిల్లా కేంద్రంలోని శ్రీలక్ష్మి నర్సింహా స్వామి డిగ్రీ, పిజీ కళాశాలలో ఎండిటర్ ప్రెన్యూర్‌షిప్ డెవెలప్‌మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రెండు రోజుల శిక్షణ సదస్సులో భాగంగా గురువారం ప్రారంభ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా.శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. స్కిల్ ఇండియా వారి సహకారంతో సఫల్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాపార అవకాశాలు, మెలకువలు, ఆర్థిఖ వనరుల సమీకరణ, వ్యాపార నిర్వహణ, ప్రభుత్వ సహకార పథకాలపై కల్పించిన అవగాహనను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ ఎర్ర శివరాజ్ మాట్లాడుతూ .. సూక్ష్మ, కుటీర, చిన్న పరిశ్రమలు స్థాపించాలనుకునే విద్యార్థులు ప్రభుత్వ సహకారంతో కార్యోన్ముఖులు కావాలని పిలుపునిచ్చారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించే క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు, రుణ సౌకర్యాలు, సబ్సీడీలు ఇచ్చి పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందని, పరిశ్రమల స్థాపనలో విద్యార్థులు అంచెలంచెలుగా ఎదిగి నలుగురికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ అవగాహన సదస్సు సమావేశంలో రిసోర్స్ పర్సన్ కొడారి వెంకటేష్, కళాశాలవైస్ ప్రిన్సిపల్ గంజి రమేష్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టీయుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆలేటి అనిల్

**ఆలేరు ప్రభాతవార్త:**



ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన ఆలేటి అనిల్ ఐఎన్‌టీయుసి యాదాద్రి భువనగిరి జిలల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైనట్టు ఐఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు జనగాం ఉపేందర్ రెడ్డి తెలిపారు. గురువారం పట్టణ కేంద్రంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య, జనగాం ఉపేందర్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆలేటి అనిల్ మాట్లాడుతూ.. నా ఎన్నికకు సహకరించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, ఐఎన్‌టీయుసీ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, పట్టణ అధ్యక్షులు ఎంఎ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు, ముదిగొండ శ్రీకాంత్, తుంగ కుమార్, గాజుల దశరథ తదితరులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా రూ.2 లక్షలు రుణమాఫీ చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 29 (ప్రభాతవార్త)

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా రైతులకు ఎటువంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీని చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు. గురువారం ఈ విషయమై స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిం చారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ మట్టయ్యకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పల్లె వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రై తులకు చేసిన రుణమాఫీ హామీ రైతులందరికీ అమలు కాకపోవడంతో వారు ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం 70 శాతం మంది రైతు లకే రుణమాఫీ చేసిందని, మిగిలిన రైతులు రుణమాఫీ కోసం బ్యాంకులు, రెవిన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఆవేదన పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేసి వారికి తిరిగి కొత్త రుణాలను మంజూరు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, తుమ్మకొమ్ము యోనా, రేపాకుల మురళి, జక్కుల వెంకటేశ్వర్లు, చిన్న వీరమల్లు, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, వెంకటనారాయణ, సాంబయ్య, వీరస్వామి, నర్సి ంహా, వీరబాబు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు

**- తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి**

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 29 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డుల మంజూరు ప్రక్రియను త్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణంలోని రహదారి బంగ్లాలో జరిగిన టియుడబ్ల్యుజె ఐజెయు నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో మూడు దఫాలుగా చర్చలు జరిపామని చర్చల్లో భాగంగా ఒక కమిటీ ఏర్పాటు చేసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రూట్ క్లియర్ చేసినట్లు తెలిపారు. సెప్టెంబర్ మొదటి వారంలో రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డుల మంజూరు విషయంలో ముఖ్యమంత్రి ప్రకటన చేయనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు అక్రిడేషన్ కార్డుల కాలపరిమితి ఉన్నందున ఈలోపే నూతన అక్రిడేషన్ల ప్రక్రియ ప్రారంభించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



హైద్రాబాద్ జర్నలిస్ట్ సొసైటికి 70 ఎకరాల స్థలం విషయంలో సుప్రీంకోర్టు తీర్పు శుభపరిణామం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పట్ల నిబద్ధతగా తెలంగాణ ప్రభుత్వం ఉందన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ హోదాలో మరొకసారి హుజూర్‌నగర్ విచ్చేసిన కె.శ్రీనివాసరెడ్డిని ఐజెయు నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో టి యుడబ్ల్యుజె ఐజెయు జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు, ఎన్.నరేందర్‌రెడ్డి, బసవోజు శ్రీనివాసాచారి, జానీపాషా, దేవరం వెంకటరెడ్డి, ఇందిరాల రామకృష్ణ, కొమరాజు అంజయ్య, ఇట్టిమళ్ల రామకృష్ణ, నాగుల్‌మీరా, రాము, వెంకటేశ్వర్లు, ఆత్కూరి వెంకటేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిసిల రాజకీయ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి

నేరేడుచర్ల ఆగష్టు 29 (ప్రభాతవార్త)

చట్ట సభలలో బిసిల రాజకీయ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాల ధనుంజయనాయుడు కోరారు. గురువారం ఆయన నేరేడుచర్లలో నిర్వహించిన బిసి ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ జనాభాలో 12 శాతం ఉన్న ఎస్సీల రిజర్వేషన్లకు చట్టబద్ధతకల్పించారని, గిరిజనులకు కూడా రాజకీయ రిజర్వేషన్ ఉన్నదని, జనాభాలో 56 శాతం ఉన్న బిసిలకు ఎందుకు చట్టబద్ధత కల్పించడం లేదని ఆయన ప్రశ్నించారు. కేవలం బిసిలలో ఐక్యత లేకపోవడం రాజకీయ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించడం లేదని అన్నారు. బిసిల కులగణన చేపట్టి ఆయా కులాల జనాభా ప్రాతిపదికన చట్ట సభలలో సీట్ల కేటాయింపు చేయాలని, బడ్జెట్‌లో కూడా ఆయా కులాల అభివృద్ధి కొరకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలని, తద్వారా సమాజంలోని అన్ని వర్గాలకు సమన్యాయం అందుతుందని ఆయన కోరారు. ఈ సమావేశంలో మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి ఆమరారపు పున్నయ్య,బిసి హక్కుల సాధన సమితి నాయకులు రావుల సత్యం, ఊదర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలలో పారిశుద్ధ్యంపై అలసత్వం వహించవద్దు

**- ఎండివో సోమసుందర్‌రెడ్డి**

నేరేడుచర్ల ఆగష్టు 29 (ప్రభాతవార్త)



గ్రామాలలో పారిశుద్ధ్యంపై అలసత్వం వహించవద్దని నేరేడుచర్ల ఎండివో సోమసుందర్‌రెడ్డి అన్నారు. ఆయన గురువారం నేరేడుచర్ల మండలం కందులవారిగూడెంగ్రామంలో పారిశుద్ధ్య పనులను, నర్సరీని, అంగన్వాడి కేంద్రాన్ని, తాగునీటి ట్యాంకులను పరిశీలించి గ్రామ పంచాయితీ రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎప్పటికప్పుడు మురికి కాలువలు, వీధుల్లో చెత్తను పరిశుభ్రం చేస్తూ ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రంలో ప్రభుత్వం బాల బాలికలకు, బాలింతలకు అందజేస్తున్న ఆహారాన్ని సక్రమంగా అందజేయాలని సూచించారు. గ్రామంలో నాటిన మొక్కలన్నింటిని సంరక్షించాలని అన్నారు. ప్రజలకు కావలసిన మౌలికసదుపాయాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పరిష్కరించాలనిపేర్కొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

# ముత్యాలమ్మ జాతర ఘనంగా జరుపుకోవాలి

హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్టు 29 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్ మండలపరిధిలోని లక్కవరం గ్రామంలో ముత్యాలమ్మ జాతరను సెప్టెంబర్ 1న ఆదివారం రోజున ఘనంగా జరుపుకోవాలని ముత్యాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ చామకూరి గురుపాదం అన్నారు. గురువారం ముత్యాలమ్మ జాతర నిర్వహణలో భాగంగా ముందుగా గ్రామంలో చల్లకుండ ఎత్తే కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గురుపాదం మాట్లాడుతూ ప్రతి ఏటా జరుపుకునే ముత్యాలమ్మ పండుగను ఈ సంవత్సరం కూడా అందరు పాల్గొని ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. అమ్మవారి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు చామకూరి మధు, శ్రీను, కోటిరెడ్డి, సాగర్, వెంకన్న, పుల్లయ్య, వీరయ్య, లింగయ్య, రామయ్య, మట్టయ్య, హుస్సేన్, క్రిష్ణ, సీతారాములు, మహేష్, గురవయ్య, రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 29 (ప్రభాతవార్త)



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ఆర్కిడ్ పాఠశాల చైర్మన్ గెల్లి రవి అన్నారు. గురువారం పట్టణంలోని ఆర్కిడ్ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాష, వ్యవహారిక భాష దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గెల్లి రవి మాట్లాడుతూ విద్యార్థుల కు క్రీడల వలన మానసిక ఉల్లాసంతోపాటు శరీర దృఢత్వం కూడా పెరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు తెలుగు భాష దినోత్సవంను పురస్కరించుకొని వ్యాస రచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జ్ ప్రసాద్, ఉపాధ్యాయులు కవిత, సబిత, నాగేశ్వరి, నాగు, ప్రకాశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీసాయినాథుని పల్లకి సేవలు

మేళ్లచెరువు ఆగష్టు 29 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో శ్రావణ గురువారం సందర్భంగా పల్లకి సేవలు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, అన్న ప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేంద్రశర్మ, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పాఠశాల స్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించాలి



**తుంగతుర్తి, ఆగష్టు 29 ప్రభాతవార్త:**

పాఠశాల స్థాయి నుంచే క్రీడాలను ప్రోత్సహించాలని స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ అన ఆనరు. మండల పరిధిలోని వెంపటి గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో పానుగంటి సుమతీ దేవి స్మారకార్థం దాయం రాజిరెడ్డి చారిట్రబుల్ ట్రస్ట్ సౌజన్యంతో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీలను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉపాధ్యాయులు క్రీడలను ప్రోత్సహించినట్లయితే పలువురు క్రీడాకారులుగా రాణిస్తారని, స్పోర్ట్స్ కోటాలో వారికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అందుకు పోలీస్ ఉద్యోగాలలో వెంపటి గ్రామమే అదర్శమని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై సైతం దృష్టి సారించాలని రెండు రోజుల పాటు జరగనున్న క్రీడల్లో రాణించే విద్యార్థులకు జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయిలో పాల్గొనే అవకాశం లభిస్తుందని తెలియజేశారు. తొలుత జాతీయ జెండా ఎగురవేశారు. మార్చ్‌ఫాస్ట్‌లో విద్యార్థుల నుంచి గౌరవవందనం స్వీకరించారు. క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించారు. క్రీడలను ప్రారంభించి విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. జాతీయ నాయకుల వేషధారణలో ఉన్న చిన్నారులతో ఫోటో దిగి ఎమ్మెల్యే సందడి చేశారు. అనంతరం మార్చ్‌ఫాస్ట్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు షీల్డ్‌లు, నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో దాయం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాయం ఝాన్సీ రాజిరెడ్డి, ఎస్జీఎఫ్ మండల కన్వీనర్ బోయిని లింగయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, దాయం విక్రమ్ రెడ్డి, మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు నల్లు రామచంద్రారెడ్డి, పానుగంటి సుమతీదేవి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సగ్గం నర్స య్య, మాజీ సర్పంచులు అబ్బగాని పద్మ సత్యనారాయణగౌడ్, నాగయ్య, తునికి సాయిలు, సింగిల్ విండో డైరెక్టర్ పులుగుజ్జ యాకయ్య, ఎస్సీ సెల్ మండల అధ య్క్షులు తప్పట్ల శంకర్, చింతకుంట్ల వెంకన్న, దాసరి శ్రీను, మూరుగుండ్ల వీరయ్య, పులుగుజ్జ నరసయ్య, భాషబోయిన వెంకన్న, ఉప్పుల రాంబాబు, విశ్రాంత ఉపాధ్యాయులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు కా ంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## స్వగ్రామానికి ఫ్రీజర్ బాక్స్ బహుకరణ

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**



మండలంలో బొడ్డుగూడెం గ్రామానికి చెందిన చుక్క బాబు, చుక్క సందీప్ వారిద్దరి సొంత డబ్బులతో స్వగ్రామానికి ఫ్రీజర్ బాక్స్ బహుకరించారు. దానికి గురువారం గ్రామస్తులకు అందజేసి మాట్లాడారు. గ్రామంలో ఎవరైనా మృతి చెందితే ఫ్రీజర్ బాక్స్ ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం వారికి గ్రామస్తులు శాలువా కప్పి ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొమ్ము సత్యనారాయణ, మాజీ సర్పంచ్ వేంపల్ల నర్సి రెడ్డి, చుక్క దేవయ్య, నాగేష్ నాయుడు, సమ్మెట స్వామి, మిడిదొడ్డి రాజయ్య, కురుమిళ్ళ రాజకుమార్, ఎలుక మల్లయ్య, దోమల శ్రీశైలం, పండుగ మల్లేష్, ప్రశాంత్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## కాలయాపన కోసమే రుణమాఫీ సర్వే

### -మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తాటికొండ సీతయ్య

**తుంగతుర్తి, ఆగష్టు 29 ప్రభాతవార్త:**



ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ సగం మంది రైతులకే చేసి మిగతా వాళ్లకు చేయకుండా సర్వే పేరుతో కాలయాపన చేస్తుంది. ఖరీఫ్ సీజన్ పూర్తి కావొచ్చింది. వరి నాట్లు పూర్తి అయి కాంగ్రెస్ ప్రభుత్వం పుణ్యమా అని ఒక్కొక్క మడి ఎండిపోయే దశకు వచ్చినాయి. కాంగ్రెస్‌కు ఓటేసిన రైతు దగాపడ్డామని గుర్తించారని, రైతు భరోసా రాకపోవడం వలన వ్యవసాయ పెట్టుబడికి వడ్డీ వ్యాపారుల వద్ద అప్పు తెచ్చి పెట్టామని, తీరా చూస్తే సరిగా వర్షాలు పడక కాలువల ద్వారా నీళ్లు వస్తాయని ఆశపడితే ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నీళ్లు రాక పొలాలు ఎండిపోతున్నాయని రైతాంగం ఆవేదన చెందుతున్నారు. కనీసం పూత కొచ్చిన పత్తి పంటైనా చేతికొస్తదా అని గుండెలు బాదుకునే పరిస్థితి రైతాంగం ఎదుర్కొంటుందని కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే నిండా ముంచిందని ఆవేదన చెందుతున్నారు. ముఖ్యమంత్రి చెప్పిన పెన్షన్, గ్యాస్ సబ్సిడీ, మహిళల అర్థిక సహాయం, క్వింటాకు రూ.500బోనస్ ఇవ్వాలని నీటమూటలైనాయని ప్రజలు సమయం కోసం ఎదిరి చూస్తున్నారని అన్నారు.

## కొండమల్లేపల్లి పట్టణంలో ముత్యాలమ్మ అమ్మవారి బోనాల సందడి

### - ముత్యాలమ్మ వారికి బోనాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్న మహిళలు

**కొండమల్లేపల్లి, ఆగష్టు 29 ప్రభాతవార్త:**



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ నుండి గురువారం ఘనంగా ముత్యాలమ్మ బోనాల వేడుకలను కాలనీ వాసులు అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ బోనాల వేడుకలో కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నెత్తిన బోనం కుండలు పెట్టుకొని వేపమండలు చేతబూని ర్యాలీగా డప్పు చప్పులతో నృత్యాలు నిర్వహిస్తూ ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఎంఆర్‌పీఎస్ మాజీ మండలాధ్యక్షుడు వస్కుల వెంకటేష్ మాట్లాడుతూ పాడిపంటలు సస్యశ్యామలంగా ఉండాలని, వర్షాలు బాగా కురవాలని, రైతులు పండించే పంటలలో అధిక దిగుబడి రావాలని, పిల్లా పాపా చల్లగా ఉండాలని ముత్యాలమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ వేడుకలో పెద్ద ఎత్తున మహిళలు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ యువకులు తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వస్కుల శ్రీను, వస్కుల బక్కలయ య్య,వసు క్లల శ్రీను, అందుగుల వెంకటేష్, అందుగుల జానయ్య, అందుగుల మల్లేష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు షరతులు లేకుండా రుణాలు మంజూరు చేయాలి

**తిరుమలగిరి ప్రభాతవార్త:**




రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణాలను మంజూరు చేయాలని ఆమ్ ఆద్మి పార్టీ సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి దుంపల మురళి రెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి రూ. 2లక్షల మేరకు రుణాలను మాఫీ చేసిందని, కానీ షరతుల పేరుతో బ్యాంకర్లు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతులకు నేటీకి కొంతమందికి రుణాలు మాఫీ కాలేదని అన్నారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు పేరుతో వ్యవసాయ అధికారులు బ్యాంకర్లు రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నారని అన్నారు. లేనిపోని నిబంధనలతో రతులు ప్రతిరోజు బ్యాంకుల చుట్టూ పడిగాపులు కాస్తున్నారని ఆయన చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతాంగానికి ఎలాంటి షరతులు లేకుండా రుణాలను మాఫీతో పాటు కొత్త రుణాలు ఇవ్వాలని ఆయన కోరారు. లేనిపక్షంలో రైతాంగంతో బ్యాంకుల ముందు ఆందోళన చేస్తామని ఆయన అన్నారు.

## ఆర్యవైశ్యుల సంఘం మండల అధ్యక్షులుగా ఊరే జనార్ధన్

**కొండమల్లేపల్లి, ఆగష్టు 29 ప్రభాతవార్త:**

కొండమల్లేపల్లి మండల ఆర్యవైశ ్య సంఘం అధ్యక్షులుగా ఊరే జనార్ధన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆర్యవైశ్యుల సంఘం సభ్యుల అభివృద్ధితో పాటు సమాజ సేవలో ముందుండాలని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు కోరారు. గురువారం మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక వనభోజనాల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం సంఘం మండల నూతన కార్యవర్గా న్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా ఊరె జనార్ధన్, ప్రధాన కార్యదర్శిగా మిర్యాల శ్రీనివాస్, కోశాధికారిగా ముచ్చర్ల కరుణాకర్లను ఎను ్నకున్నారు. మాజీ మండలాధ్యక్షుడు జిన్నం రాంమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దేవరకొండ మున్సి పల్ చైర్మన్ ఆలంపల్లి నర్సి ంహా, రాష్ట్ర పట్టణాధ్యక్షుడు సముద్రాల ధనయ్య, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ ఆదర్శ పాఠశాలు,గ్రామ పారిశుధ్య పనుల తనిఖీ

**నూతనకల్,29ఆగస్ట్,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిధిలోని తాళ్ల సింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాల,బక్క హేముల తండాలో జరిగిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను, గ్రామ పంచాయతీలో జరుగుతున్న పారిశుధ్య పనులను ఏడబ్ల్యూ సెంటర్స్, సబ్ సెంటర్‌లను గురువారం తనిఖీ చేసినట్లు మండల ప్రత్యేక అధికారి బాలు, ఎంపిడివో సునీతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల పనులు సకాలంలో పూర్తి చేయాలని, గ్రామాలలో జరుగుతున్న పారిశుధ్య పనుల పట్ల సిబ్బంది ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. గ్రామాలలో ప్రజలకు వ్యాపిస్తున్న విష జ్వరాల పట్ల ఆరోగ్య సిబ్బ.ంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శశికళ, మండల విద్యాధికారి రాములు నాయక్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు ,ఆరోగ్య సిబ్బంది,అంగన్వాడీ టీచర్లు,ఎంపి డబ్ల్యూ ఎస్ ,తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**రూ.5 వేలు నగదు అందజేసిన అంతటి పారిజాత నర్సింహ్మా గౌడ్**

**చిట్యాల రూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని నాలుగో వార్డుకు చెందిన ఏర్పుల లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.గురువారం ఆగ్రామంలోని మృతుడు కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు అంతటి పారిజాత నర్సింహ్మాగౌడ్ పాల్గొని లింగయ్య చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం రూ.5వేలు నగదును ఆర్థిక సహాయం అందజేశారు.ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, కార్యదర్శి చిరగోని శ్రీశైలం యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అంతటి సత్తయ్య గౌడ్, మాజి అధ్యక్షుడు చీమల వీరేశం యాదవ్, ఉపాధ్యక్షుడు పగిళ్ళ యాదయ్య, కార్యవర్గ సభ్యులు పబ్బు గిరిప్రసాద్ గౌడ్, తాటికొండ సత్యనారాయణ



యాదవ్, మన్యం సత్యం యాదవ్, యాదవ సంఘం చైర్మన్ బైకాని నాగరాజు యాదవ్, పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, శంభులింగేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ ఆరూరి నరసింహ, మాజి ఉపసర్పంచ్ ఏనుగు మాధవి, సుధాకర్ రెడ్డి, మాజి వార్డు సభ్యులు అంతటి శోభరాజు, కాటం సత్తయ్య యాదవ్, అంశల శ్రవణ్ కుమార్, గోలి మహేశ్, మంకాల శ్రీను, ఎల్లంల సాయికుమార్, చిరగోని గణేష్ యాదవ్, చెరుకు శ్రీకాంత్, కూరాకుల సుధీర్, గోలి నరేష్, ఆరూరి శివ, బైకాని స్వామి యాదవ్ ఉన్నారు.

# తెలంగాణ పద్మబ్రాహ్మణ పురోహిత సంఘం ప్రధాన కార్యదర్శిగా బోగ మహేశ్ పంతులు

*చిట్యాల రూరల్ ఆగస్టు 29 ప్రబాతవార్త*

తెలంగాణ పద్మబ్రాహ్మణ పురోహిత సంఘం ప్రధాన కార్యదర్శిగా చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ సహిత అంబికా జగదీశ్వరాలయం పురోహితుడు బోగ మహేశ్ పంతులు నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రుద్ర పాండురంగ శాస్త్రి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.గతంలో మహేశ్ పంతులు ఆ సంఘం రాష్ట్ర కోశాధికారిగా బాధ్యతలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహేశ్ పంతులు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ల మ ండల కేంద్రంలోని పద్మశాలి అన్నసత్రం సమపంలోని విజయలక్ష్మి గార్డెన్స్‌లో ఈ నెల 31వ తేదీ శనివారం రోజున ఉదయం గం.10.05 ని.లకు తనతోపాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పదవీ ప్రమాణ



స్వీకారం చేయనున్నట్లు ఆయన తెలిపారు.తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రుద్ర పాండురంగ శాస్త్రి అప్పగించిన పదవీ బాధ్యతలను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి పురోహిత సంఘం జాతీయ సభ్యు లందరూ సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.తన నియామకానికి సహకిరంచిన పద్మబ్రాహ్మణ పురోహిత సంఘం జాతీయ అధ్యక్షుడు గుజ్జం నబొజ్జయ్య పంతులుతో పాటు ఆ సంఘం జాతీయ సభ్యులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యం

*చౌటుప్పల్, ఆగస్టు 29 ప్రభాతవార్త*



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి,డిసిసి సీనియర్ నాయకులు పబ్బు రాజుగౌడ్‌లు అన్నారు. చిన్న కొండూరు గ్రామ కాంగ్రెస్ కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సంక్షేమ పథకాలను వివరిస్తూ గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ సమావేశంలో బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, చెన్నగోని అంజయ్యగౌడ్, ఉప్పు భద్రయ్య, మాజీ ఎంపిపి వెలిగ సుజాత రాజశేఖర్‌రెడ్డి, చింతపల్లి వెంకట్‌రెడ్డి, తిగుళ్ల పెంటయ్య, బక్క శ్రీనాథ్, నర్సింహ, ప్రదీప్, సాయి, రఘు/, అంజయ్య, కిషన్, శ్రీనివాస్, మహేష్, ప్రభాకర్ తదితరులున్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సమూహిక జన్మదిన వేడుకలు

*కోదాడ ప్రభాతవార్త:*



విశ్రాంత ఉద్యోగులు సమస్యలకు దూరంగా ఉంటూ వృద్ధాప్యాన్ని సంతోషంగా డపాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. గురువారం స్థానిక పెన్షనర్స్ భవన్‌లో ఆగస్టు నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల పుట్టినరోజు వేడుకలను కోదాడ యూనిట్ అథనయక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆనందంగా సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదని అన్నారు. అనంతరం నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బొల్లు రాంబాబు, విద్యాసాగర్, అమృత రెడ్డి, భ్రమరాంబ, శోభ, పందిరి రఘువరప్రసాద్, గడ్డం నరసయ్య, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి

*నాగారం 29 ప్రభాతవార్త*

భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంను విజయవంతం చేయాలని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వం ప్రతి రెండు సంవత్సరాలకు రద్దయిపోతుందని మళ్లీ ప్రతి ఒక్కరూ తప్పక సభ్యత్వ నమోదు చేసుకోవాలని అన్నారు. కేంద్రంలో సెప్టెంబర్ ఒకటో తేదిన సభ్యత్వ ప్రధాని మోడీ ప్రారంభిస్తారని రాష్ట్రంలో సెప్టెంబర్ మూడో తేదిన మొదలు ప్రారంభించి మండల కేంద్రంలో సెప్టెంబర్ ఐదో తేదిన సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారని అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ సభ్యత్వ నమోదు కార్యదర్శి కూరాకుల వెంకన్న, బిజెపి మండల అధ్యక్షులు మొల్కపురి చిరంజీవి, జిల్లా కార్యవర్గ సభ్యులు దేశగాని నర్సయ్య, మండల నాయకులు కుంభం కరుణాకర్, నాయకులు కొమిరెల్లి, వెంకన్న, ఎల్లచారి, కిరణ్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ కేంద్ర్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**సిడిపిఓ చంద్రకళ,వైద్యాధికారిణి డాక్టర్ శైలి**



**డిండి,ఆగస్టు 29,ప్రభాతవార్త** అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని డిండి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ శైలి, సిడిపిఓ చంద్రకళలు పేర్కొన్నారు. గురువారం డిండి సెక్టార్, ఎర్రారం సెక్టార్‌లోని చిన్నారులకు పిహెచ్‌సిలో వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈసందర్భంగా చిన్నారుల బరువును తూకం వేసి వారి తల్లిదండ్రులకు పలు సలహాలను, సూచనలను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు పౌష్టికాహారం అందు తుందని, ఆయా కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యం పెరుగుదలకు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పర్యవేక్షణ చేయడం జరుగుతుందని, అదేవిధంగా వారికి పూర్వ ప్రాథమిక విద్యను అందజేస్తున్నామని, ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తల్లి దండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు రేణుక, సత్యకుమారి, అంగన్‌వాడీ టీచర్లు చంద్రకళ, సత్యవాణి, అంగన్‌వాడీ ఆయాలు, ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ అమ్మవారికి బోనాలు

*డిండి,ఆగస్టు 29,ప్రభాతవార్త*



మండలకేంద్రమైన డిండిలో గురువారం పోచమ్మ అమ్మవారి బోనాలను కన్నుల పండువగా నిర్వహించారు.ఈసందర్భంగా మహిళలు నూతనంగా కొనుగోలు చేసిన మట్టిపాత్రలో అమ్మవారికి బోనంను నైవేద్యంగా వండి, పసుపు,కుంకుమలు, వేపాకులతో అలంకరించారు. అనంతరం మహిళలు,చిన్నారులు బోనాలను ఎత్తుకుని ఊరేగింపుగా డప్పుచప్పుళ్ల మధ్య పోచమ్మ అమ్మవారికి బోనాలను కోటమైసమ్మ వద్ద సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. ఈసందర్భంగా మాజీ డిండి మాజీ సర్పంచి మేకల సాయమ్మకాశన్న మాట్లాడుతూ పోచమ్మ అమ్మవారి ఆశీస్సులతో డిండి ప్రజలందరికి మంచి చేకూరాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు బూషిపాక వెంకటయ్య, ఎ.టి.రాధికాకృష్ణ, పొలం లక్ష్మణ్, వావిళ్ల సాలయ్య, వెంకటేష్, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, నల్లగంతుల రవి, పున్న దినేష్, వెంకటయ్య, బాల్‌రెడ్డి, గడ్డమీది సాయి, లక్ష్మారెడ్డి, పొలం శ్రీనులతోపాటు పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# మల్లయ్య మృతి పట్ల సంతాపం తెలిపిన నాయకులు

**నార్కట్‌పల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త** మండలంలోని చెర్వుగట్టు గ్రామానికి చెందిన చీర మల్లయ్య అనార్యోంతో గురువారం అకాల మరణం చెందారు. ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ జిల్లా గ్రంధాలయ మాజి చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మాజి సర్పంచ్ మల్గ బాలకృష్ణతో కలిసి మల్లయ్య మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చితమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఆయన వెంట ఆటో యునియన్ సభ్యులు తదితరులు ఉన్నారు.



## ఎలాంటి షరతులఉు లేకుండా నిర్ధిష్ట గడువులోగా రుణమాఫీ పూర్తి చేయాలి

### -తహసిల్దార్ కార్యాలయం ముందు సిపీఎం ధర్నా

*గుండాల ప్రభాతవార్త:*

రూ.రెండు లక్షల వరకు ఉన్న ప్రతి రైతు పంట రుణాలను ఏకకాలంలో మాఫీ చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ చేసిన వాగ్దానం ప్రకారం ఏలాంటి షరతులు లేకుండా నిర్ధిష్ట గడువులోగా పూర్తి చేయాలని సీపీఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉరువారం సీపీఎం గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీ కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 567లో అనేక నిబంధనలు విధించి రైతుల సంఖ్యలో కుదింపు చేయడం సరికాదని, షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర క్యాబినేట్ మంత్రులు రోజుకొక ప్రకటన చేయడంతో రైతుల్లో గందరగోళం నెలకొందని అన్నారు. ఏకకాలంలో రూ.2లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేసి ఆచరణలో అనేక కొర్రీలు పెట్టి రైతు రుణమాఫీ 40 శాతం కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. గుండాల మండలంలో వేలాది మంది రైతులు అర్హుల జాబితాలో ఉంటే మూడు విడతల్లో కలిపి కొద్దిమంది రైతులకే రుణమాఫీ అయిందన్నారు. జిల్లాలో లక్షల సంఖ్యలో రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ కోసం విడుదల చేసిన 567 జీవోను సవరించి



రేషన్ కార్డు నిబంధనలు తొలగించాలని కోరారు. రూ.రెండు లక్షల పైన అప్పు ఉన్న దానితో సంబంధం లేకుండా ప్రభుత్వం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. పహాణి నకలు మీద రుణం ఇచ్చిన బ్యాంకులకు రేషన్ కార్డులతో పనేంటని ప్రశ్నించారు. అనంతరం వివిధ డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని నాయబ్ తహసిల్దార్ నీలిమకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభునయలు పోతరబోయిన సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ అంజమ్మ, మహమ్మద్ ఖలీల్, మల్లెబోయిన బాలయ్య, లింగయ్యతో పాటు మరికొంతమంది రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల చదువులకు సహకరిస్తున్న దివిస్ ల్యాబోరేటరీస్ సేవలు అమోఘం

*వలిగొండ, ప్రభాతవార్త :*



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థుల చదువుకు సహకరిస్తున్న దివిస్ ల్యాబోరేటరీస్ సేవలుఅమోఘమని అని ప్రధానోపాధ్యాయులు నగేష్ అభివర్ణించారు. గురువారం మండలంలోని గోకారం, జాలుకాలువ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు చౌటుప్పల్ మండలంలోని దివిస్ ల్యాబోరేటరీస్ సౌజన్యంతో 134 మంది విద్యార్థులు రూ.3,31,444విలువ గల నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగ్, వాటర్ బాటిల్స్, సాండిల్స్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో దివిస్ అధికారులు ఎస్.సాయిక్రిష్ణ, జి.వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి సాయి, తిరుపతమ్మ, మద్దెల సందీప్, సురేంద్ర, ఉపాధ్యాయులు కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరికి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

### -ఆర్డీవో కార్యాలయం ముందు సీపీయం

### రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా

*భువనగిరి రూరల్, ప్రభాతవార్త :*

సాగు చేస్తున్న రైతులందరికి ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని, గ్రామసభల ద్వారా టెక్నికల్ సమస్యలను పరిష్కరించాలని సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆర్డీవో కార్యాలయం ముందు సీపీయం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీ సగం మంది రైతులకే మాఫీ కావడం వలన మిగతా సగం మంది రైతులు అయోమయానికి గురవుతున్నారని అన్నారు. బ్యాంకుల చుట్టూ, వ్యవసాయ అధికారుల చుట్టూ పనులు మాని తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో అతి తక్కువ వర్షపాతం నమోదైన కారణంగా కరువు జిల్లాగా ప్రకటించారు. కరెంటు కోతలను నివారించి నాణ్యమైన కరెంటును 24



గంటల పాటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజుగౌడ్, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు నాయకులు దయ్యాల నర్సింహా, మాయ కృష్ణ, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, సీపీయం బొమ్మలరామారం మండల కార్యదరిన రాకల శ్రీశైలం, నాయకులు ఏదునూరిమల్లేశం, పల్లెర్ల అంజయ్య, కొండమడుగు నాగమణి, అబ్దుల్లాపురం వెంకటేష్, వనం రాజు, సిలివేరు ఎల్లయ్య, కొండా అశోక్, కూకుట్ల కృష్ణ, గోరెమియా తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్మెన్ యుద్ధభేరి మహాధర్నను విజయవంతం చేయాలి

### -మజ్దూర్ యూనియన్

*ఆలేరు ప్రభాతవార్త:*




ఇంజినీరింగ్ సమస్యల పరిష్కారం కోసం మజ్దూర్ యూనియన్ సెప్టెంబర్ 3న సికింద్రాబాద్ డిఆర్ఎం కార్యాలయం ముందు చేపట్టే ట్రాక్ మెన్ యుద్ధభేరి మహాధర్నాను విజయవంతం చేయాలని మజ్దూర్ యూనియన్ ఆలేరు బ్రాంచ్ చైర్మన్ తిరుపతిరావు, సెక్రటరీ దేవరాజు, ఎలేందర్ గురువారం పట్టణ కేంద్రం ఏర్పాటు చేసిన సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రెజరీ శ్రీశైలం, తిరుపతి, వేణు, రవికిరణ్, ప్రవీణ్, బత్తుల కిరణ్, జోగు భాస్కర్, రామాంజనేయులు, అంజి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

### -11 రోజుల్లోగా నిమజ్జనం చేయాలి

### -డీజేల ఏర్పాటుకు అనుమతులు లేవు

### -ఉత్సవ కమిటీ వారు వినాయకుల ఏర్పాటు సమాచారం ఇవ్వాలి

### -రాత్రి 11 గంటలలోగా నిమజ్జనం ముగించాలి

### -నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు

### -రాజాపేట ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్

*రాజాపేట ప్రభాతవార్త:*

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు సాంప్రదాయంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రాజాపేట ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ తెలిపారు. గురువారం రాజాపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, యువకులు, మైనార్టీ సంఘ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన






సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్సవ కమిటీ నిర్వహకులు వినాయకుని ఏరాప్టఉ వివరాలను తెలపాలని, పరిసర ప్రాంతాలవారికి ఇబ్బందులు కలగకుండా మంటపాల ఏర్పాటు నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. డీజే అనుమతులు లేవని, 11 రోజులలోగా వినాయకుని నిమజ్జనం చేయాలని, మంటపాల వద్ద నిర్వాహకులు తగు సూచనలు పాటించాలని కోరారు. రాత్రి 11 గంటలలోగా వినాయకుని నిమజ్జనం జరాలని కచ్చితంగా చెప్పారు. ఇతరులు ఇతర మతస్తులు ఇబ్బందులకు గురి కాకుండా పండుగ జరుపుకోవాలని ఎస్సై సూచించారు. మంటప ఏర్పాటు విషంలో అఖండ దీపం విషయంలో జాగ్రత్తలు వహించాలని ఎస్ఐ చెప్పారు. వినాయకుని ఏర్పాటు విషయాన్ని పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇచ్చి అనుమతి పొందాలని ఆయన తెలిపారు. నిబంధనల అతిక్రమించిన అశాంతి వాతావరణం నెలకొల్పే ప్రయత్నం చేసిన చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు ప్రకాష్, మైసయ్య, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, రాజాపేట పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధనయక్షులు ఐరేని నవీన్ కుమార్, మాజీ ఎంపీటీసీ దాచేపల్లి రాజు, మాజీ సర్పంచ్ అంకతి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ్ పద్మావతికి సన్మానం

### - సన్మానించిన ముస్లిం మైనార్టీలు

### - మజీద్ కమిటి సభ్యుల ఎన్నిక వివరాలు అందజేత

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 29 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పర్యటనకు వచ్చిన కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి హుజూర్‌నగర్ పట్టణ కాంగ్రెస్ ముస్లిం మైనార్టీసెల్ నాయకులు గురువారం శాలువాలతోసత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మసీద్ నిర్వహణకు మేనేజ్‌మెంట్ కమిటిని గత శుక్రవారం ముస్లిం మతపెద్దలు,స్థానిక ముస్లింలు ఎన్నుకున్న పాలకవర్గం సభ్యుల వివరాలను ఈ సందర్భంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ సైదా, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మనూ ్సర్ అలీ, మైనార్టీ నాయకులు రజాక్ బాబా, జానిమియా తదితరులు పాల్గొన్నారు.

